


సూర్య
www.suryaa.com


# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 31 జనవరి 2024 పేజీలు 12




## GENERAL ENGLISH ★ INTER MODEL PAPERS










# గ్రూప్-2 ప్రిలిమ్స్: చెక్-ఇన్-టెస్ట్
## భారతీయచరిత్ర

# గాంధీజీ దృష్టిలో రామరాజ్యం అంటే..?



**1. ప్రాచీన భారతదేశ చరిత్రలో గంగానదికి దక్షిణంగా గల ప్రాంతం ఈ విధంగా పిలవబడింది?**
1. అనర్తి 2. తక్షశిల
3. చోళ
4. పై మూడింటిలో ఒకదానిని మించిన జవాబు ఉన్నది.

**2. భారతీయ ఉపఖండంలో ఇనుము వాడకం సుమారుగా ఎప్పటినుండి మొదలయింది?**
1. 9000 సంవత్సరాలకి పూర్వం
2. 12000 సంవత్సరాలకు పూర్వం
3. 6000 సంవత్సరాలకు పూర్వం
4. ఇవేవీ కావు

**3. భారతీయ ఉపఖండంలో ఇనుము వాడకం ప్రారంభమయినది?**
1. 15000-1000 బి.సి. 2. 3000-1500 బిసి
3. 8000-7000 బిసి 4. ఇవేవీ కావు

**4. బీహార్‌లోని బౌద్ధ విక్రమశిల విశ్వవిద్యాలయంను స్థాపించినది?**
1. గోపాల 2. ధర్మపాల
3. దేవపాల 4. రవికీర్తి

**5. క్రీస్తుపూర్వం రెండో శతాబ్దిలో సంస్కృతంలో రాయబడి మరియు సుదర్శన తటాకం మరమ్మత్తుల గురించి చెప్పే జునాఘడ్ శాసనాన్ని జారీ చేసినది?**
1. హర్ష 2. కనిష్క
3. రుద్రదమన 4. పై మూడింటిలో ఒక దానిని మించిన జవాబు ఉన్నది.

**6. అలహాబాద్ సమీపంలోని గర్వా దేవాలయం మరియు ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ దియోగర్ దశావతార దేవాలయాలు శిథిలాలు ఎవరి వాస్తుకళలకు చెందినవిగా చెప్పబడుతున్నాయి?**
1. మౌర్యులవి 2. గుప్తులవి
3. రాష్ట్రకూటులవి 4. పై మూడింటిలో ఒకదానిని మించి జవాబు ఉన్నది.

**7. కుమారగుప్తుడిచే స్థాపించబడి హర్షుడుచే 100 గ్రామాలు దానం చేయబడిన నలంద విశ్వవిద్యాలయంతో సంబంధం కలిగిన ఆచార్యులు?**
1. ధర్మపాల 2. శీలభద్ర
3. హుయాత్సాంగ్ 4. పై మూడింటిలో ఒక దానిని మించిన జవాబు ఉన్నది.

**8. ఢిల్లీ సుల్తానుల కాలంలో ఇల్బారి అనే పదం?**
1. నాణెములతో సంబంధం కలది
2. ఇదో తెగకు చెందిన పదం 3. ఇదొక పన్ను
4. మూడు ఆప్షన్స్‌లో రెండు ఆప్షన్లు నిజం అయినవి.

**9. ఈ క్రింది యుద్ధాలలో పాల్గొన్న ప్రత్యర్థులలో సరికాని జతను గుర్తించండి?**
1. హాల్దీ ఘాట్ యుద్ధం - మహారాణా ప్రతాప్ మరియు అక్బర్
2. మొదటి పానిపట్టు యుద్ధం - బాబర్ మరియు ఇబ్రహీం లోడి
3. రెండవ పానిపట్టు యుద్ధం - టిప్పుసుల్తాన్ మరియు మరాఠాలు
4. పై మూడింటిలో ఒక దానిని మించిన జవాబు ఉన్నది.

**10. తబకత్-ఇ-అక్బరి అనే గ్రంథం దాదాపుగా అబుల్ ఫజల్ రాసిన అక్బర్ నామాతో సరిపోల్చదగిన సమాచారంతో ఉన్నది. కాగా దీనిని రచించినది ఎవరు?**
1. గుల్‌బదన్ బేగం 2. నిజాముద్దీన్ అహ్మద్
3. అబ్దుల్ హమీద్ బహోరీ 4. తబతబ

**11. నేనే ఖలీఫా అంటూ నాణెములను ముద్రించటమే కాక శుక్రవారం మసీదులో తానే దేవుడనంటూ సంబోధించుకున్నది ఎవరు?**
1. అల్లా ఉద్దీన్ ఖిల్జీ 2. మహమ్మద్ బిన్ తుగ్లక్
3. గియాజుద్దీన్ తుగ్లక్
4. కుతుబుద్దీన్ ముబారక్ ఖిల్జీ

**12. చోళుల కాలంలో ఈ క్రింది వానిలో భిన్నమయినది?**
1. తట్టార్ పొట్టం 2. కళ్యాణ నక్కాణం
3. ఉప్పాయం 4. ఎన్నాయిరై

**13. రాజరాజచోళుడి తంజావూర్ బృహదీశ్వరాలయానికి సంబంధించినది?**
ఎ. ఈ ఆలయ నిర్మాణానికి కావలసిన నిధులను కల్యాణీ చాళుక్య ఖజానా నుండి దోచారు.
బి. తంజావూరు బృహదీశ్వరాలయం కింద రాజరాజచోళుడి సమాధి ఉందని చెపుతారు.
సి. తంజావూరు బృహదీశ్వరాలయం పదహారు అంతస్థుల నిర్మాణం
డి. తంజావూరు బృహదీశ్వరాలయం నయనార్లు అనే మతశాఖ వారిచే పూజింపబడింది.
1. పై నాలుగు ఆప్షన్‌లలో నాలుగూ నిజం
2. పై నాలుగు ఆప్షన్లలో మూడు నిజం
3. పై నాలుగు ఆప్షన్లలో ఒక్కటి మాత్రమే నిజం
4. పై నాలుగు ఆప్షన్లలో రెండు ఆప్షన్లు నిజం.

**14. సూఫీమత దర్వేష్‌లను వారికి చెందిన సూఫీశాఖలతో సరిగ్గా జత చేయండి?**
1. నిజాముద్దీన్ జాలియా ఎ. నక్షాబంది
2. బహావుద్దీన్ జకారియా బి. ఖాద్రీ
3. అహ్మద్ సర్ హిందీ సి. చిస్తి
4. మిలాన్ మీర్ డి. సుహ్రావర్ది
1. 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
2. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
3. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4. 1-బి, 2-సి, 3-ఎ, 4-డి

**15. ఈ క్రింది వానిలో సూఫీకి సంబంధించి సరికాని జతను గుర్తించండి.**
1. ఫన - దేవుడిపై అచంచల విశ్వాసం
2. జికర్ - దేవుడిపై నిరంతర ధ్యానంలో ఉండేవారు
3. సమ - కీర్తనలు ద్వారా దేవుడిని ఆరాధించడం
4. వజౌద - దేవునిపట్ల ఉపవాస దీక్ష


**16. భారతదేశం నుండి సూరేకారంను ఎగుమతి చేసుకున్న యూరోపియన్లు ఎవరు?**
1. పోర్చుగీసు 2. డచ్ వారు
3. డేన్‌లు 4. ఫ్రెంచ్ వారు

**17. భారత జాతీయోద్యమంలో గాంధీజీకి సంబంధించిన అంశాలతో నిజం అయినది?**
1. 1921లో గాంధీజీని ఆంగ్లేయులు అరెస్టు చేసారు.
2. చౌరీ-చౌరా సంఘటన వల్ల మహాత్మా గాంధీ శాసనోల్లంఘన ఉద్యమాన్ని ఆపివేసారు.
3. గాంధీ తన జీవితంలో మొట్టమొదటి బహిరంగ సభను బెనారస్ హిందూ యూనివర్సిటీలో చేసారు.
4. పై మూడు ఆప్షన్స్‌లో ఒక్కటి మాత్రమే నిజము.

**18. మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కి చెందిన పత్రిక ఏది?**
1. జమిందార్ 2. ది కామ్రేడ్
3. అల్ హిలాల్ 4. పై మూడింటిలో ఒకటికి మించిన నిజం ఉంది.

**19. 1940లో ఆచార్య వినోబాబావే వ్యక్తి సత్యాగ్రహాన్ని ప్రారంభించినది**
1. పున్నపర్ వయలార్, కేరళ
2. నాడియా-ఖేద్‌జిల్లా, గుజరాత్
3. పౌనార్-మహారాష్ట్ర
4. శివారాంపల్లి, హైదరాబాద్, తెలంగాణ

**APPSC గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫిబ్రవరి 25న నిర్వహిస్తున్నారు. తెలంగాణలో కూడా త్వరలో గ్రూప్ పరీక్షల షెడ్యూలు వచ్చే అవకాశం ఉంది. ఈ పరీక్షలకు సిద్ధమౌతున్న అభ్యర్థులు భారతదేశ చరిత్రలో తమ ప్రిపరేషన్ స్థాయిని పరీక్షించుకునేందుకు కొన్ని ప్రామాణిక ప్రశ్నలతో కూడిన ప్రశ్నాపత్రాన్ని ఇస్తున్నాం.. ముందుగా ప్రశ్నలకు సమాధానాలను గుర్తించి తరువాత జవాబులు సరిచూసుకోండి.. ఈ 30 ప్రశ్నలలో మీరు గనుక కనీసం 15 ప్రశ్నలకు సరియగు జవాబులు గుర్తించితే చరిత్ర విభాగంలో మీ సంసిద్ధత బాగున్నదని చెప్పవచ్చు.**




**20. ఎప్పటిలోగా భారతదేశం నుండి వైదొలుగుతామని, అప్పటి ఇంగ్లాండ్ ప్రధాని అట్లీ 1947 ఫిబ్రవరి 20న ఒక ప్రకటన జారీ చేసారు?**
1. ఆగష్టు 1947 2. జూన్ 1948
3. జనవరి 1948 4. ఇవేవీ కావు

**21. 1932లో ఆల్ ఇండియన్ హరిజన సంఘ్‌ని స్థాపించినవారు?**
1. డా. బి.ఆర్. అంబేద్కర్
2. బాబూ జగజ్జీవనరాం 3. జ్యోతిబాపూలే
4. మహాత్మాగాంధీ

**22. భారత జాతీయోద్యమం ఒకపక్క జరుగుతుండగానే దానికి సమాంతరంగా భారతీయ రాష్ట్రాలయిన కశ్మీర్‌రాజా, హైదరాబాద్ నిజాం, ట్రావెన్‌కోర్ రాజాలు జరిపిన ఉద్యమాన్ని ఇలా పిలిచారు?**
1. స్వరాజ్ ఉద్యమం
2. సంస్థానాల ప్రజా ఉద్యమం (State Peopels Movement)
3. ప్రజా మండలి ఉద్యమం 4. ఇవేవీ కావు.

**23. స్వదేశీ వస్తు వాడకం, విదేశీవస్తు బహిష్కరణ అనే కార్యక్రమం ఏ జాతీయోద్యమ ఘట్టంలో మొట్టమొదటిగా చూడగలం**
1. స్వయం పరిపాలనోద్యమం
2. సైమన్ కమిషన్ రాకడ సందర్భంగా
3. బెంగాల్ విభజన సందర్భంగా
4. పై నాలుగింటిలో ఒక దానికి మించిన జవాబు ఉన్నది.

**24. బీహార్‌లో చంపారన్ సత్యాగ్రహం చేస్తున్నపుడు (1917) గాంధీజీని విషప్రయోగం నుండి కాపాడింది ఎవరు?**
1. రవీంద్ర పాఠక్ 2. బతాక్ మెయిన్
3. హమీద్ అన్సారీ 4. రాజేంద్రప్రసాద్

**25. 1906 కలకత్తా జాతీయ కాంగ్రెస్ సమావేశంలో స్వరాజ్య అనే పదాన్ని మొట్టమొదటగా ప్రవేశపెట్టినది?**
1. ఎ.ఓ. హ్యూమ్ 2. గోపాలకృష్ణగోఖలే
3. దాదాభాయి నౌరోజీ 4. బద్రుద్దీన్ త్యాబ్జి

**26. కేబినెట్ మిషన్ ప్లాన్ (1946) మంత్రిత్రయ రాయబారం అనేది భారతదేశానికి రావటానికి కారణం**
ఎ. జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి
బి. భారతదేశానికి అధికారాన్ని బదిలీ చేయవలసిన రాజ్యాంగపరమయిన చర్చల కొరకు
సి. పాకిస్తాన్ కొరకు దేశవిభజన డిమాండ్ చేస్తున్న జిన్నా వాదనలు వినడానికి
1. సి మాత్రమే 2. ఎ మాత్రమే
3. బి మాత్రమే 4. పై ఎ,బి,సి ఆప్షన్స్‌లో ఒకదానికి మించిన అంశాల కొరకు కేబినెట్ మిషన్ ప్లాన్ వచ్చినది.

**27. గాంధీ దృష్టిలో రామరాజ్యం భావనలో నిజం ఐనది**
ఎ. ప్రజలందరూ సుఖ సంతోషాలతో బ్రతికేది
బి. రామరాజ్యంలో హింసకు తావులేదు
సి. ఏ కారణాల వల్ల గానీ ప్రజల్లో ఏ ఒక్కవర్గం కూడా వివక్షకు గురికాని సమాజం కలిగిన రాజ్యము.
డి. 1929 సెప్టెంబరు 19 నాటి యంగ్ ఇండియా పత్రికలో గాంధీజీ రామరాజ్య భావనను ప్రస్తావించారు.
1. 'ఎ' మాత్రమే నిజం
2. ఎ, బి మరియు సి మాత్రమే నిజం
3. ఎ,బి,సి,డి నిజం 4. డి ఒక్కటే నిజం అయినది.

**28. ఈ క్రింది జతలలో సరి అయిన జతలు గుర్తించండి.**
ఎ. దీక్షా భూమి - అంబేద్కర్ బౌద్ధమతాన్ని తీసుకున్న నాగపూర్‌లోని ప్రదేశం
బి. చైత్యభూమి - అంబేద్కర్ ఘాట్ పేరు
సి. మహాపరినిర్వాణ భూమి - చనిపోవడానికి ముందు అంబేద్కర్ నివసించిన ప్రదేశం
డి. శిక్షా భూమి - లండన్‌లోని అంబేద్కర్ మెమోరియల్.
1. పై నాలుగు ఆప్షన్‌లలో రెండు ఆప్షన్లు నిజం
2. పై నాలుగు ఆప్షన్‌లలో నాలుగూ నిజం
3. పై నాలుగు ఆప్షన్స్‌లో ఎ,బిలు నిజం
4. సి ఆప్షన్ మాత్రమే నిజం

**29. తెలుగు నేలపై మొదటిసారిగా జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశం, అది ఎక్కడ?**
1. బెజవాడ 2. రాజమండ్రి
3. కాకినాడ 4. గుంటూరు

**30. గాంధీజీ దృష్టిలో సహాయనిరాకరణ అంటే అర్థము?**
ఎ. ఎదుటివారి పట్ల సహాయాన్ని నిరాకరించడం
బి. శత్రువుల పట్ల సహాయాన్ని నిరాకరించడం
సి. ఆంగ్లేయులకి ఎట్టి పరిస్థితుల్లోను ఏ విధమయిన పన్నులు చెల్లించకుండా నిరాకరించడం
డి. ఎదుటివారిపట్ల (లేదా) శత్రువుల పట్ల మౌనాన్ని ఆశ్రయించడం
1. ఎ మరియు బి 2. డి
3. సి 4. ఎ, బి, సి, డి

**జవాబులు :**
1)1, 2)4, 3)1, 4)2, 5)3, 6)2, 7)4, 8)2, 9)3, 10)2, 11)4, 12)4, 13)1, 14)2, 15)4, 16)2, 17)4, 18)3, 19)3, 20)2, 21)4, 22)2, 23)4, 24)2, 25)3, 26)3, 27)3, 28)2, 29)3, 30)3



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# నాగర నిర్మాణశైలి



**అయోధ్యలోని రామాలయాన్ని నాగరశైలిలో ఇనుము, సిమెంటు వాడకుండా పూర్తిగా శిలలతో నిర్మించారు. అద్భుతంగా నిర్మితమైన ఈ ఆలయాన్ని చూశాక చాలా మంది దేవాలయ నిర్మాణ శైలుల గురించి తెలుసుకోవాలనే ఉత్సుకతను కనపరిచారు. పోటీ పరీక్షల కోణంలో కూడా దేవాలయ నిర్మాణ శైలుల గురించి అవగాహన అవసరం.**

సాధారణంగా శిల్పశాస్త్రంలో ఆలయాల నిర్మాణానికి సంబంధించి మూడు పద్ధతులు ఉంటాయి. అవి నాగర, ద్రవిడ, వేసర. ఇందులో నాగరశైలి ఎక్కువగా ఉత్తర భారతదేశంలో కనిపిస్తుంది. ద్రవిడ శైలిలో దక్షిణాది ఆలయాలను నిర్మిస్తుంటారు. నాగరశైలిలో భారతీయ సంస్కృతి ఉట్టిపడటమే కాకుండా హిందూ ధర్మానికి దర్పణం పడుతుంది. అందులో అటు కళాత్మకత, ఇటు ఆధ్యాత్మికత ప్రతిబింబిస్తుంది. 5వ శతాబ్దం నుండి ఈ శైలిలో ఆలయ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఉత్తర భారతదేశంతో పాటు కర్ణాటకలోనూ ఈ తరహా కట్టడాలు కనిపిస్తాయి. ఏళ్ళు గడిచేకొద్దీ నాగరశైలిలో ఎన్నో మార్పులు వచ్చాయి. గుప్తుల హయాంలో దీనికి మంచి ఆదరణ లభించింది.

- నాగరశైలి ఆలయాల్లో గర్భగుడి, మండపం, ప్రదక్షిణ పాద, శిఖర, అమలక, కలశ, అంతరాల, జగతి అనే భాగాలు ఉంటాయి.
- గర్భగుడిని జన్మస్థానంగా పరిగణిస్తారు. అందుకే అక్కడ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తారు.
- నాగరశైలిలో జగతిపైన ఆలయ నిర్మాణాన్ని చేపడతారు. గర్భగుడికి ఎదురుగా మండపాన్ని నిర్మిస్తారు. గర్భగుడికిపైన ఉండే గోపురాన్ని శిఖరంగా వ్యవహరిస్తారు. మేరుపర్వత ఆకృతిలో దీన్ని నిర్మిస్తారు.
- నాగరశైలి ఆలయాలకు భారీ ప్రహరీగోడలు, పుష్కరిణి ఉండదు. దానికి బదులుగా ప్రదక్షిణ పదం ఉంటుంది.
- శిఖరానికి పైన ఉండే నిర్మాణాన్ని అమలక అంటారు. ఆ శిఖరం పైన కలశాన్ని ఏర్పాటు చేస్తారు.
- నాగరశైలిలో నిర్మించే ఆలయాల్లో ఇనుము వాడరు. ఇనుముతో కడితే తుప్పు పట్టి, ఆకృతి త్వరగా దెబ్బతింటుంది. దీర్ఘకాలం మన్నేలా పూర్తిగా శిలలతో నిర్మిస్తారు.

**ఆలయ నిర్మాణాల శైలులు :**

ఆలయాల నిర్మాణానికి సంబంధించి మూడు విభిన్న నిర్మాణ శైలులున్నాయి. అవి నగారా (ఉత్తరం), ద్రవిడ (దక్షిణం), మరియు వేసర (నాగారా మరియు ద్రవిడ మిశ్రమం)

**నాగర లేదా ఉత్తర భారత శైలి**

ప్రధానాంశాలు : రాతి వేదికపై నిర్మించబడింది. బహుళ టవర్లు (శిఖరాలు), లాటినా, ఫంసనా, వలభి ఉప రకాలు.

ప్రధానంగా ఉత్తర భారతదేశంలో కనిపిస్తుంది. ఉదా.– ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్.

**మధ్యభారత దేవాలయాలు.**

ప్రధానాంశాలు : ఇసుకరాతి నిర్మాణం, గుప్తుల కాలం నాటి దేవాలయాలు, పంచాయతన శైలి (ఉదా.– దేవమర్ ఆలయం)

**పశ్చిమ భారతీయ దేవాలయాలు.**

ప్రధానాంశాలు : గుజరాత్, రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్. వైవిధ్యమైన రాతి రకాలు, విపరీతమైన శిల్పాలు.

**తూర్పు భారత దేవాలయాలు.**

ప్రధానాంశాలు : బెంగాల్‌లో టెర్రకోట నిర్మాణం, పాల శైలి శిల్పాలు, విశిష్టమైన వంగ శైలి.

**ఒడిశా దేవాలయాలు.**

ప్రధానాంశాలు : రేఖాపిడ, పిధాదేయుల్, ఖాక్రా నిర్మాణ ఆదేశాలు. స్క్వేర్ గ్రౌండ్ ప్లాన్, విలాసవంతముగా చెక్కబడిన బాహ్య భాగాలు.

**కొండ దేవాలయాలు.**

ప్రధానాంశాలు : కాశ్మీర్, కుమాన్, గర్వాల్, చెక్క నిర్మాణం. పగోడా ఆకారాలు, కర్కోట కాలం ప్రాముఖ్యత.

**ద్రవిడ లేదా దక్షిణ భారత శైలి.**

ప్రధానాంశాలు : కాంపౌండ్ వాల్, గోపురం ప్రవేశ ద్వారం, మెట్ల పిరమిడ్, విమానం లోపల పరివేష్టితమైన ఉంది.

ప్రధాన ఆలయ పట్టణాలు కాంచీపురం, తంజావూరు, మధురై, కుంభకోణం.

**ద్రావిడ మరియు నాగర శైలుల విశిష్ట లక్షణాలు**

| లక్షణాలు | ద్రావిడ శైలి | నాగర శైలి |
|---|---|---|
| సరిహద్దు గోడలు మరియు గేట్‌వేలు | ఆలయాల చుట్టూ ఎత్తైన సరిహద్దు గోడలున్నాయి.ముందు గోడకు గోపురం అని పిలువబడే ఎత్తైన ప్రవేశ ద్వారం ఉంది. | దీనికి విస్తృతమైన సరిహద్దు గోడలు లేదా గేట్‌వేలు లేవు. |
| కిరీటం, మూలకం | అష్టభుజి ఆకారంలో ఉండి శిఖరం అని అంటారు. | గోళాకార ఆకారంలో కలశాన్ని అంటారు. |
| స్పైర్ / విమానాలు | సరళంగా పైకి లేచే స్టెప్డ్ పిరమిడ్ రూపంలో ప్రదర్శించబడింది. | విమానం వంపు తిరిగింది. |
| విమానాల సంఖ్య | ఒక విమానం మాత్రమే ఉంటుంది. అది ప్రధాన ఆలయం పై ఉంటుంది. అనుబంధ పుణ్యక్షేత్ర ఆలయాలకు విమానాలు లేవు | ప్రధాన ఆలయంతోపాటు అనుబంధ పుణ్యక్షేత్ర ఆలయాలకు విమానాలకు కూడా విమానాలన్నాయి. |
| నీటి లక్షణాలు | ఆలయ ప్రాంగణం లోపల వాటర్ ట్యాంక్ ఉండడం ఇక్కడి ప్రత్యేకత. | సాధారణంగా ఆలయ ప్రాంగణంలో నీటి ట్యాంకులు లేదా రిజర్వాయర్లు లేవు. |

# ఆధునిక ఆంధ్రదేశ చరిత్ర - ప్రాక్టీస్ ప్రశ్నలు

(గత వారం తరువాయి.... )

26. ఈ క్రింది వానిలో బౌద్ధ ఆరామం ఉన్న ప్రదేశం?
 ఎ) బొజ్జనకొండ బి) ఘంటసాల
 సి) శంకరం డి) దూపాడు

27. జైనమత తాత్విక చింతన అయిన 'శాద్వాదం'ను చెప్పినది?
 ఎ) నాగార్జునుడు బి) సోమదేవయసూరి
 సి) కాలకసూరి డి) కొండకుండా చార్య

28. ఈ క్రింది వానిలో బౌద్ధ మహాస్థూపం కల ప్రదేశం?
 ఎ) నేలకొండపల్లి బి) చందవరం
 సి) దూపాడు డి) గాజులబండ

29. శాతవాహనుల కాలంనాటి సప్తాంగాలలో ఇది లేదు?
 ఎ) రాజు బి) మంత్రి సి) మిత్రులు డి) గూఢచారి

30. ఎక్కువ కాలం అంటే సుమారు 56 సంవత్సరాలు శాతవాహన రాజ్యాన్ని పాలించినది?
 ఎ) గౌతమిపుత్ర శాతకర్ణి బి) యజ్ఞ శ్రీ శాతకర్ణి
 సి) మొదటి శాతకర్ణి డి) రెండో శాతకర్ణి

31. దేశీభాషను ప్రస్థావించిన శాతవాహనుల గ్రంథం?
 ఎ) లీలావతి పరిణయం బి) బృహత్కథ
 సి) గాధాసప్తశతి డి)వాత్సాయనకామసూత్రాలు

32. శాతవాహన వర్తక వాణిజ్యాలలో అత్యున్నత వడ్డీ రేటు ఎంతశాతం ఉండేది?
 ఎ) పది శాతం బి) రెండు శాతం
 సి) పన్నెండు శాతం డి) ఆరుశాతం

33. తన రాజ్యంలో నివసించే బౌద్ధ బిక్షువుల సంక్షేమం కోసం ధర్మ మహామాత్రులను నియమించినది?
 ఎ) మొదటి కృష్ణుడు బి) శ్రీముఖుడు
 సి) రెండో శాతకర్ణి డి) యజ్ఞ శ్రీశాతకర్ణి

34. బౌద్ధ స్థూప నిర్మాణంలో ఈ పదాన్ని ఉపయోగించరు?
 ఎ) వేదిక బి) అండం
 సి) ఛత్రావళి డి) అంతరాళం

35. బౌద్ధమతంలోని పంచకల్యాణాలు చెక్కబడి ఉన్న ఏకైక బౌద్ధ స్థూపం?
 ఎ) భట్టిప్రోలు బి) అమరావతి
 సి) నాగార్జున కొండ డి) సాంచి

36. వాశిష్ఠీపుత్ర శాతకర్ణి అనే సోదరుడితో వారసత్వ యుద్ధంలో గెలిచి రాజ్య అధిష్ఠన చేసినది?
 ఎ) గౌతమిపుత్ర శాతకర్ణి బి) యజ్ఞశ్రీశాతకర్ణి
 సి) మొదటి శాతకర్ణి డి) రెండో శాతకర్ణి

37. ఈ క్రింది వారిలో ఎవరు శాతవాహన వంశానికి చెందనివారు?
 ఎ) మొదటి కృష్ణుడు బి) మొదటి పులోమావి
 సి) నాల్గవ పులోమావి డి) రెండో పులోమావి

38. శాతవాహన రాజ్యపతనంతో వీరికి సంబంధం లేదు?
 ఎ) చుటులు బి) అభిరులు
 సి) ఆంధ్రులు డి) పల్లవులు

39. శాతవాహన రాజు తప్పనిసరిగా ఏ రెండు శాస్త్రాలలో ప్రవీణుడై ఉండాలి?
 ఎ) చరిత్ర–తత్వం బి) తర్కం–వేదం
 సి) గణిత–న్యాయశాస్త్రం డి) వ్యాపార శాస్త్రం

40. శాతవాహననులలో ఏ చక్రవర్తి శక, యవన, పహ్లవ, క్షహరాటుల వంశాన్ని అంతం చేశాడు?
 ఎ) యజ్ఞ శ్రీశాతకర్ణి బి) గౌతమిపుత్రశాతకర్ణి
 సి) మొదటి కృష్ణుడు డి) కుంతల శాతకర్ణి

41. ఈ క్రింది శాతవాహనుల కాలంలో ఒక ఆహారం (పాలనా విభాగం) కాదు?
 ఎ) మా మల్లహార బి) కోడూర హార
 సి) కార్లేహార డి) సోపారహార

42. శాతవాహనుల కాలంనాటి గహపతులు అనగా?
 ఎ) కుటుంబ పెద్దలు బి) గ్రామపెద్దలు
 సి) నిగమ సభాసభ్యులు
 డి) పంచాయతీ తీర్పులు చెప్పేవారు

43. శాతవాహనుల కాలంలో పండిన పంటలో రాజుకిచ్చే భాగాన్ని ఏమని పిలిచారు?
 ఎ) బలి బి) భాగ సి) భోగ డి) శుల్క

44. క్రింది వానిలో సరికాని జతను గుర్తించుము?
 ఎ) బదయంత్రికులు–నీటి యంత్ర కార్మికులు
 బి) శేలవధకులు – శిల్పాలు చెక్కేవారు
 సి) కులారికులు – కుమ్మరి పని చేసేవారు
 డి) కమరలు – వస్తువులకు మెరుగులు పెట్టేవారు

45. శాతవాహన చక్రవర్తులలో మగధను ఏలడం ప్రారంభించినది?
 ఎ) కుంతల శాతకర్ణి బి) యజ్ఞశ్రీ శాతకర్ణి
 సి) రెండో శాతకర్ణి డి) మొదటి కృష్ణుడు

46. పటిష్ఠమైన నౌకాదళాన్ని ఏర్పాటు చేసిన శాతవాహన రాజు?
 ఎ) గౌతమిపుత్ర శాతకర్ణి బి) యజ్ఞశ్రీ శాతకర్ణి
 సి) మూడోపులోమావి డి) మొదటి శాతకర్ణి

47. శాతవాహన రాజు స్వభావం ఇది కాదు?
 ఎ) దైవాంశ సంభూతుడు బి) రాచరికం వారసత్వం
 సి) మంత్రి మండలి సలహాలను పాటించాడు
 డి) రాజు నిరంకుశుడు

48. జైనమతంలోని శ్వేతాంబరులు – దిగంబరులు ఇద్దరూ ఇష్టపడే గ్రంథం ఏది?
 ఎ) చేదీసూత్రం బి) మూలసూత్రం
 సి) సమయసారం డి) సమయధర్మం

49. అత్యంత జనాదరణ పొందిన నాగార్జునా చార్యుడి రచన?
 ఎ) ప్రజ్ఞా పారమిత బి) సుహృల్లేఖ
 సి) మాధ్యమికవాద డి) శూన్యవాద

50. శాతవాహనుల కాలంలో ఇది సరైన వ్యాఖ్యానం కాదు?
 ఎ) వీరు వైదికులు కానీ బౌద్ధంను పోషించారు
 బి) వీరు తొలుత బౌద్ధం ఆనక వైదికం
 సి) వీరు తొలుత జైనం ఆనక వైదికం
 డి) వీరు కేవలం వైదికులే–రాణులు మాత్రం బౌద్ధం

**జవాబులు :**

26) సి 27) డి 28) డి 29) డి 30) డి 31) సి 32) సి 33) ఎ 34) డి 35) బి 36) బి 37) సి 38) సి 39) సి 40) బి 41) సి 42) సి 43) సి 44) డి 45) ఎ 46) బి 47) డి 48) సి 49) బి 50) బి

KGH ACADEMY
HYDERABAD

# GENERAL ENGLISH for All Competitive Exams

**In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given**

I. The COVID-19______ (1) is ______ (2) worst so far that the country and the world ______ (3) seen in the 21st century and it is likely to persist till the entire world's population is ______ (4) of naturally infected. All India Institute of Medical Sciences (AIIMS) Director Prof. Randeep Guleria has ______ (5) .

1. (1) pandemic (2) specific (3) endemic (4) partial
2. (1) a (2) an (3) the (4) no article
3. (1) hare (2) has (3) were (4) is
4. (1) vaccine (2) vaccination (3) vaccinated (4) vaccinating
5. (1) say (2) says (3) said (4) saying

**In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given.**


II. Vice President M.Vekaiah Naidu, on Monday __________(1) the scientific community to strive to excel and innovate for ________(2) the lives of the people, by coming up with out-of- the-box solutions to address various challenges faced by mankind. Advocating for the greater enrolment of women in the higher educational and research institutions, he also said that ___(3) research conducted by any institution __________(4) relevant ___________(5) society. 'Every scientist should strive to excel and innovate for improving the lives of the people. In other words, scientists should come up with out-of-the-box solutions to address various challenges faced by mankind from climate change to agriculture to health and medicine, among others,' he said.

1. (1) called upon (2) called on (3) called off (4) called up
2. (1) Improve (2) improves (3) improving (4) improved
3. (1) A (2) An (3) the 4) no article
4. (1) should be (2) may be (3) might be (4) would be
5. (1) For (2) to (3) with (4) by

**In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given.**

III. Gulshan Nazir, mother _________(1) former Chief Minister of Jammu and Kashmir, was___________(2) by the Enforcement Directorate in Srinagar___________(3) Wednesday in a money laundering case. Ms. Nazir appeared __________(4) the ED around 11.30 am and was accompanied by Ms. Mufti. She _______(5) for about three hours,officials said. After the questioning ended, Ms. Mufti said, 'The agencies, which were meant to do serious work, have been used against politicians.

1. (1) Off (2) of (3) from (4) for
2. (1) Requested (2) greeted (3) welcomed (4) questioned
3. (1) On (2) upon (3) to (4) from
4. (1) infront of (2) before (3) on (4) behind
5. (1) is questioned (2) was questioned (3) questions (4) questioned




**CLOZE TEST**

**In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given**

**1V.** A total of 103 corona warriors – health and sanitation workers ______ (1) COVID-19 in Uttar Pradesh and so far the families of 41 of ______ (2) had received the Rs. 50 lakh ex-gratia compensation promised to them, according ______ (3) the State government. Chief Minister Yogi Adityanath provided the details in a written reply in the Assembly ______ (4) Thursday to a direct question ______ (5) Sanjay Garg, Samajwadi Party MLA from Saharanpur.

1. (1) died of (2) died with (3) died on (4) died off
2. (1) her (2) him (3) them (4) they
3. (1) to (2) with (3) for (4) too
4. (1) on (2) from (3) since (4) till
5. (1) with (2) for (3) with (4) by

**In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given**

V. President Ramnath Kovind underwent a cataract surgery at the _____(1) Referral and Research Hospital on Wednesday. A Rashtrapati Bhavan statement said the President was _____(2) from hospital _____(3) the surgery. Earlier in March, _____(4) 75 year-old President had _____(5) a bypass surgery. Mr. Kovind has been active post his heart surgery and recently undertook a four-day trip to Jammu and Kashmir and Ladakh.

1. (1) Army (2) Army's (3) Arms (4) Armies
2. (1) discharged (2) admitted (3) visited (4) come
3. (1) before (2) in (3) during (4) after
4. (1) a (2) an (3) the (4) no article
5. (1) under go (2) underwent (3) undergone (4) under

**In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given**

VI. Arunachal Pradesh Chief Minister Pema Khandhu has ______ (1) a social awakening ______ (2) polygamy and a proper debate on property rights for the ______ (3) child. Polygamy is prevalent in several of the 26 tribes ______ (4) more than 100 sub-tribes in the frontier State. Mr. Khandu said polygamy needed to become obsolete in the ______ (5) world.

1. (1) seek (2) seeks (3) sought (4) seeking
2. (1) on (2) over (3) upon (4) against
3. (1) girl (2) girls (3) woman (4) women
4. (1) or (2) but (3) and (4) unless
5. (1) modern (2) old (3) ancient (4) previous

**In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given**

VII. Remembering Mahatma Gandhi, the Prime Minister _____ (1) the nation that on 2nd October, 2014, the countrymen _____ (2) to fulfill the dream of the Father of the Nation of a 'Clean India' by his 150th birth _____ (3) (in 2019). Pitching on 'Swachh Bharat', the Prime Minister _____(4) the youth of the nation to come forward and _____(5) to the scheduled survey so that their cities do not lack behind in survey rankings..

1. (1) addressed (2) mentioned (3) reminded (4) remembered
2. (1) gifted (2) pledged (3) promised (4) ordered
3. (1) year (2) anniversary (3) anniversary (4) party
4. (1) urged (2) requested (3) requested (4) ordered
5. (1) complete (2) make (3) make (4) contributed

In the following passage some words have been deleted. Fill in the blanks with the help of the alternatives given

VIII. There _____(1) in the city of Ujjain a poor tailor _____(2) Ramphal. As he was very poor, he _____(3) to live and work in one little room with his wife and _____(4) three small children. The children fought _____(5) each other and made somuch noise.

1. (1) lived (2) stayed (3) inhabited (4) existed
2. (1) famous (2) named (3) known (4) titled
3. (1) wished (2) liked (3) had (4) wanted
4. (1) few (2) a few (3) their (4) some
5. (1) to (2) upon (3) for (4) with

**Answers**

| | | | | |
|---|---|---|---|---|
| I. 1) 1 | 2)1 | 3)3 | 4)3 | 5)3 |
| II. 1) 1 | 2)4 | 3)4 | 4)4 | 5)2 |
| III. 1) 2 | 2)4 | 3)1 | 4)2 | 5)2 |
| IV. 1) 1 | 2)3 | 3)1 | 4)1 | 5)4 |
| V. 1) 2 | 2)1 | 3)4 | 4)3 | 5)3 |
| VI. 1) 3 | 2)4 | 3)1 | 4)3 | 5)1 |
| VII. 1) 3 | 2)2 | 3)3 | 4)1 | 5)4 |
| VIII. 1) 1 | 2)2 | 3)3 | 4)3 | 5)4 |


KVR Sir, Director,
KVR English Academy
Dilsukh Nagar, Hyderabad
Cell 9391057113




# TS Intermediate Model Question Papers

## Political Science (Civics) Second Year

Time : 3 Hrs Max. Marks : 100

సెక్షన్-ఎ

**I. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని మూడింటికైనను 40 పంక్తులకు మించకుండా సమాధానములు రాయండి.**

**3×10=30**

1. భారతరాజ్యాంగ ప్రధాన లక్షణాలను వివరించండి?
2. భారత రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులను వివరించండి?
3. భారత రాష్ట్రపతి అధికారాలు, విధులు వివరించండి?
4. భారత ఎన్నికల సంఘం, నిర్మాణం, అధికారాలు, విధులు పేర్కొనుము.
5. ప్రత్యేక తెలంగాణా ఉద్యమ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులను పేర్కొనుము.

సెక్షన్-బి

**II. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని ఎనిమిదింటికైనను 20 పంక్తులకు మించకుండా సమాధానములు రాయండి? 8×5=40**

6. భారత జాతీయోద్యమ ఆవిర్భావానికి దారితీసిన ఏవేని నాలుగు కారణాలు వివరించండి?
7. భారత ఉపరాష్ట్రపతి ఎన్నిక మరియు విధులు తెలుపుము?
8. రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారాలు వివరించండి?
9. సర్కారియా కమిషన్ సిఫారసులను తెలపండి?
10. కేంద్ర-రాష్ట్రాల మధ్య శాసన సంబంధాలు వివరించండి?
11. భారతదేశంలో అవినీతి నిరోధక చట్టాలను గురించి తెలపండి?
12. పెద్దమనుషుల ఒప్పందంలో ఉన్న అంశాలను వివరించండి?
13. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లో ఉన్న అంశాలను వ్రాయండి?
14. ఇ-గవర్నెన్స్ అంటే ఏమిటి? దాని ప్రయోజనాలు తెలపండి?
15. 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 లోని ముఖ్యాంశాలు వివరించండి?
16. సమాచారహక్కు చట్టంలోని ముఖ్యాంశాలు వ్రాయండి?
17. భారత విదేశాంగ విధానానికి ఉన్న ఏవేని రెండు లక్షణాలను వివరించండి?

సెక్షన్-సి

**III. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని పదిహేనింటికైనను 5 పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి?**

15×2=30

18. భారత రాజ్యాంగ సభ
19. అతివాదుల పద్ధతులు తెలపండి?
20. ఏవేని నాలుగు ప్రాథమిక విధులు వ్రాయండి?
21. రాజ్యాంగ అత్యవసర పరిస్థితి
22. ఎన్నికల గణం
23. రాష్ట్ర కార్యనిర్వాహక శాఖ
24. నీతి ఆయోగ్
25. రాష్ట్ర గవర్నర్ విచక్షణాధికారాలు
26. అంతర్రాష్ట్ర మండలి
27. గ్రామసభ
28. ఎల్.ఎమ్. సంఘ్వి కమిటి
29. జాతీయ ఎన్నికల దినం ఎప్పుడు జరుపుకుంటారు?
30. శివసేన
31. అవినీతి రూపాలు రాయండి?
32. మిలియన్ మార్చ్
33. సకల జనుల సమ్మె
34. లోకాయుక్త
35. స్టాక్ హోల్డర్స్ అంటే ఎవరు?
36. బ్రిక్స్ లో సభ్య దేశాలు ఏవి?
37. ఐక్యరాజ్యసమితి ప్రధానాంగాలు తెల్పుము?

## Political Science (Civics) First Year

Time : 3 Hrs Max. Marks : 100

సెక్షన్-ఎ

**I. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని మూడింటికైనను 40 పంక్తులకు మించకుండా సమాధానములు రాయండి.**

**3×10=30**

1. రాజనీతి శాస్త్రాన్ని నిర్వచించి, దాని పరిధిని వివరించుము.
2. రాజ్యాన్ని నిర్వచించి, దాని ప్రధాన లక్షణాలను వివరించండి.
3. గాంధీజీ భావజాలంపై ఒక వ్యాసం వ్రాయండి.
4. ప్రజాస్వామ్యాన్ని నిర్వచించి, దాని లక్షణాలను వివరించండి.
5. శాసనసభ నిర్మాణం, మరియు అధికారాలు, విధులు వివరించండి.

సెక్షన్-బి

**II. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని ఎనిమిదింటికైనను 20 పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి?**

8×5=40

6. రాజనీతి శాస్త్రానికి-అర్థశాస్త్రానికి మధ్యగల సంబంధము పేర్కొనండి?
7. సార్వభౌమాధికార ఏవేని నాలుగు రకాలను వివరించండి?
8. శాసనం యొక్క ఏవైనా నాలుగు రకాలను వివరించండి?
9. వ్యక్తి శ్రేయోవాదంను చర్చించండి?
10. పౌరహక్కులు మరియు రాజకీయ హక్కులను వివరించండి?
11. మానవ హక్కులను క్లుప్తంగా తెలపండి?
12. సహజీకృత పౌరసత్వం పొందడానికి గల పద్ధతులను తెలపండి?
13. ఏవేని నాలుగు ప్రజాస్వామ్య ప్రయోజనాలను వివరించండి?
14. లౌకికరాజ్యం లక్షణాలను వివరించండి?
15. లిఖితరాజ్యాంగం ప్రయోజనాలను మరియు నష్టాలు తెలుపండి?
16. న్యాయ సమీక్షాధికారం చర్చించండి?
17. సమాఖ్య-ఏకకేంద్ర ప్రభుత్వాల మధ్య వ్యత్యాసాలను తెలపండి?

సెక్షన్-సి

**III. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని పదిహేనింటికైనను 5 పంక్తులకు మించకుండా సమాధానములు రాయండి.**

15×2=30

18. ప్రవర్తనావాదం
19. సమాజశాస్త్రం
20. సమాజం అంటే ఏమిటి?
21. ఏకత్వ సార్వభౌమాధికార సిద్ధాంతం
22. జాతిని నిర్వచించండి?
23. జాతీయవాదం రెండు ప్రయోజనాలను వ్రాయండి?
24. ఆర్థిక సమానత్వం 25. సామాజిక న్యాయం
26. అహింసా సిద్ధాంతం
27. నైతిక విధులు 28. సహజ హక్కులు
29. ద్వంద్వ పౌరసత్వం
30. పునరాయనం అంటే ఏమిటి?
31. మతరాజ్యం అంటే ఏమిటి?
32. లిఖిత రాజ్యాంగం అంటే ఏమిటి?
33. అధికార పృథక్కరణ సిద్ధాంతం అంటే ఏమిటి?
34. సెనెట్
35. ద్విశాసనసశాఖ అంటే ఏమిటి?
36. అరిస్టాటిల్ ప్రభుత్వ వర్గీకరణ
37. సమిష్టి బాధ్యత



ఆర్.సుఖదేవ్, సీనియర్ ఫ్యాకల్టీ, హనుమకొండ.

## Economics Second Year

**MODEL QUESTION PAPER**

Time : 3 Hrs Max. Marks : 100

సెక్షన్-ఎ

**నోట్ - 1) ఏవైనా మూడు ప్రశ్నలకు 40 పంక్తుల్లో సమాధానమిమ్ము.**

**2) ప్రతి ప్రశ్నకు 10 మార్కులు**

1. భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలను విమర్శనాత్మకంగా విశ్లేషించండి.
2. భాతీయాదాయంలో రంగాలవారీ వాటాలను సంక్షిప్తంగా పరిశీలించండి.
3. వ్యవసాయరంగంలో అల్ప ఉత్పాదకతకు కారణాలను విశదీకరించండి.
4. భారతీయ ఆర్థిక వ్యవస్థలో చిన్నతరహా పరిశ్రమల పాత్రను వివరించండి.
5. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమపథకాలను క్లుప్తంగా వివరించండి.

సెక్షన్-బి

**నోట్ - 1. ఏవైనా ఎనిమిది ప్రశ్నలకు 20 పంక్తుల్లో సమాధానమిమ్ము**

**2. ప్రతి ప్రశ్నకు 5 మార్కులు**

6. జాతీయ ఆరోగ్య విధానం (ఎన్‌హెచ్‌పి) 2017ని వివరించండి.
7. వివిధ నిరుద్యోగిత రకాలను పరిశీలించండి.
8. భారతదేశంలో పేదరికానికి గల కారణాలను పరిశీలించండి.
9. నీతి ఆయోగ్‌పై లఘువ్యాఖ్యను రాయండి.
10. గ్రామీణ ఋణగ్రస్తతకు కారణాలేవి?
11. నాబార్డ్ విధులను వివరించండి.
12. 1991 పారిశ్రామిక విధాన తీర్మానం ప్రధాన లక్షణాలు ఏవి?
13. జీవిత భీమాసంస్థ (ఎల్ ఐసి) ప్రధాన లక్ష్యాలేవి?
14. డబ్ల్యుటిఓ లక్ష్యాలను వివరించండి?
15. పర్యావరణాన్ని ఎందుకు సంరక్షించాలి?
16. రాష్ట్రంలో విద్య తీరుతెన్నులను క్లుప్తంగా వ్యాఖ్యానించండి?
17. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాముఖ్యతను చర్చించండి.

సెక్షన్-సి

**నోట్ - 1) ఏవైనా పదిహేను ప్రశ్నలకు 5 పంక్తుల్లో సమాధానమిమ్ము**

**2) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు**

18. ఆర్థిక వృద్ధి
19. జననీ సురక్ష యోజన
20. జనాభా విస్ఫోటనం
21. అక్షరాస్యతారేటు
22. తలసరి ఆదాయం
23. సంతులిత ప్రాంతీయాభివృద్ధి
24. దీర్ఘదర్శి ప్రణాళిక, వార్షిక ప్రణాళిక
25. హరిత విప్లవం
26. బఫర్ నిల్వ
27. ఆహారభద్రత
28. సంగ్రహణ పరిశ్రమ
29. సరళీకరణ
30. తృతీయరంగం
31. శిలాజ ఇంధనాలు
32. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి
33. విదేశీ వర్తక చెల్లింపుల శేషం
34. సుస్థిరమైన అభివృద్ధి
35. పర్యావరణ రకాలు
36. టిఎస్-ఐపాస్
37. మిషన్ కాకతీయ

## Economics First Year

Time : 3 Hrs Max. Marks : 100

సెక్షన్-ఎ

**నోట్ - 1) ఏవైనా మూడు ప్రశ్నలకు 40 పంక్తుల్లో సమాధానమిమ్ము.**

**2) ప్రతి ప్రశ్నకు 10 మార్కులు**

1. క్షీణోపాంత ప్రయోజన సూత్రాన్ని వివరించి, పరిమితులను, ప్రాధాన్యతను విశదీకరింఛండి.
2. చరానుపాతాల సూత్రాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించండి.
3. సంపూర్ణపోటీ అర్థాన్ని వివరించి, సంపూర్ణ పోటీలో ధర నిర్ణయ విధానాన్ని చిత్రీకరించండి.
4. జాతీయాదాయాన్ని లెక్కించడానికి గల వివిధ పద్ధతులను వివరించండి.
5. కీన్స్ ఉద్యోగితా సిద్ధాంతాన్ని వివరించండి.

సెక్షన్-బి

**నోట్ - 1) ఏవైనా ఎనిమిది ప్రశ్నలకు 20 పంక్తుల్లో సమాధానము రాయండి.**

**2) ప్రతి ప్రశ్నకు 5 మార్కులు**

6. ప్రయోజనము అంటే ఏమిటి? అవి ఎన్ని రకాలు?
7. సూక్ష్మ-స్థూల అర్థశాస్త్రాలను విభేదించండి?
8. డిమాండ్ రేఖ ఋణాత్మక వాలుకు గల కారణాలను విపులీకరించండి?
9. ధర డిమాండ్ వ్యాకోచత్వం ప్రాముఖ్యతను వివరించండి?
10. సప్లయి అంటే ఏమిటి? సప్లయి నిర్ణాయకాలను వివరించండి?
11. ఏకస్వామ్య పోటీ లక్షణాలు ఏవి?
12. నిజ వేతనాలను నిర్ణయించే కారకాలు ఏమిటి?
13. జాతీయాదాయాన్ని నిర్ణయించే అంశాలు ఏవి?
14. ప్రభుత్వ రాబడి మార్గాలేవి?
15. ద్రవ్యం ప్రాథమిక, ద్వితీయ విధులను వివరించండి?
16. గణాంకశాస్త్రం అంటే ఏమిటి? అర్థశాస్త్రంలో దానికి గల సంబంధాన్ని వివరించండి?
17. మధ్యగతం అంటే ఏమిటి? దాని ప్రయోజనాలు, పరిమితులను తెల్పండి?

సెక్షన్-సి

**నోట్ - 1) ఏవైనా పదిహేను ప్రశ్నలకు 5 పంక్తులలో సమాధానాలు రాయండి?**

**2) ప్రతిప్రశ్నకు 2 మార్కులు**

18. స్థూల అర్థశాస్త్రం
19. సంపద భావన
20. ఆర్డినల్ ప్రయోజనం
21. ధరరేఖ / బడ్జెట్ రేఖ
22. డిమాండ్ ఫలం
23. ధర డిమాండ్ వ్యాకోచత్వం రకాలు
24. పూరక వస్తువులు
25. ఉత్పత్తి ఫలం
26. వస్తు వైవిధ్యం
27. ఒప్పంద భాటకం
28. నికర వడ్డీ
29. సి.ఎస్.ఓ.ను విస్తరించి దాని బాధ్యతను తెల్పుము
30. 'సీ' - మార్జెట్ సూత్రం
31. వేతన కోత విధానం
32. వస్తు మార్పిడి పద్ధతి
33. క్లియరింగ్ హౌస్ 34. నెట్ బ్యాంకింగ్
35. 'పై' రేఖా చిత్రం
36. 4 మరియు 1-6ల గుణ మధ్యమం కనుక్కోండి
37. కింద తెలిపిన విలువలకు మధ్యగతమును కనుక్కోండి?
 15, 9,12,3,7,5,10,6 మరియు 17



ఎం.అన్నారెడ్డి , సీనియర్ ఫ్యాకల్టీ , హనుమకొండ.

# 'పద్మ' పురస్కారాలు

**'పద్మ' అవార్డులు భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారాలు, పద్మ అవార్డును భారత ప్రభుత్వం 1954లో ప్రారంభించింది. 1955లో వీటికి పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ప్రతి ఏటా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ అవార్డుల ప్రదానం జరుగుతోంది. ఈ ఏడాది మొత్తం 132 మందికి పద్మ అవార్డులను ప్రకటించగా.. అందులో ఐదుగురికి పద్మవిభూషణ్ (వీరిలో ఇద్దరు తెలుగువారు), 17 మందికి పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీ అవార్డులు దక్కాయి. వీటి వివరాలు తెలుసుకుందాం.....**

**పద్మ విభూషణ్ :**

ఇది భాతరదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం. ఈ పురస్కారం పతకం రూపంలో వుంటుంది, దీనిపై దేవనాగరి లిపిలో "పద్మ" "విభూషణ్"లు రాయబడి ఉంటాయి.

**పద్మభూషణ్ :**

ఇది భాతరదేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం. ఈ పురస్కారం పతకం రూపంలో వుంటుంది, దీనిపై దేవనాగరి లిపిలో "పద్మ" "భూషణ్"లు రాయబడి ఉంటాయి.

**పద్మశ్రీ :**

ఇది భారతదేశ నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం. ఈ పురస్కారం పతకం రూపంలో వుంటుంది, దీనిపై దేవనాగరి లిపిలో "పద్మ" "శ్రీ"లు ఉంటాయి.




**పద్మ పురస్కారాలు 2024**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. ఈ ఏడాది మొత్తం 132 మందికి పద్మ అవార్డులను ప్రకటించగా.. అందులో ఐదుగురికి పద్మవిభూషణ్, 17 మందికి పద్మ భూషణ్, 110 మందికి పద్మశ్రీ అవార్డులు దక్కాయి. ప్రముఖ సినీనటుడు చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంక య్యనాయుడికి పద్మవిభూషణ్ పురస్కారం లభించింది. ఐదుగురికి పద్మవిభూషణ్ లభించగా వారిలో ఇద్దరు తెలుగువారు కావటం విశేషం.

సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి ఫాతిమా బీవీ, నటులు మిథున్ చక్రవర్తి, విజయకాంత్ తదితరులను పద్మభూషణ్ వరించింది. మొత్తంగా అవార్డులు దక్కినవారిలో 30 మంది మహిళలు, 8 మంది విదేశీయులు ఉన్నారు. మరణానంతరం 9 మందికి అవార్డులను ప్రకటించారు.

**పద్మవిభూషణ్**

1.వైజయంతీమాల బాలి (కళలు, తమిళనాడు)
2.కొణిదెల చిరంజీవి (కళలు, ఏపీ)
3.ఎం.వెంకయ్యనాయుడు (ప్రజా సంబంధాలు, ఏపీ)
4.బిందేశ్వర్ పాఠక్ (మరణానంతరం)- (సామాజికసేవ, బీహార్)
5.పద్మ సుబ్రహ్మణ్యం (కళలు, తమిళనాడు)

**పద్మభూషణ్**

ఈ ఏడాది మొత్తం 17 మందికి పద్మ భూషణ్ అవార్డులు దక్కాయి.

1.ఎం.ఫాతిమా బీవీ (మరణానంతరం), రాష్ట్రం-కేరళ 2.హర్మస్‌జీ ఎన్ కామా, మహారాష్ట్ర 3.మిథున్ చక్రవర్తి, పశ్చిమ బెంగాల్ 4.సీతారాం జిందాల్, కర్ణాటక 5.యోంగ్ లు, తైవాన్ 6.అశ్విన్ బాలాచంద్ మెహతా, మహారాష్ట్ర 7.సత్యబ్రత ముఖర్జీ, పశ్చిమ బెంగాల్ 8.రామ్ నాయక్, మహారాష్ట్ర 9.తేజస్ మధుసూదన్ పటేల్, గుజరాత్ 10.ఒలిచెరి రాజగోపాల్, కేరళ 11.దత్తాత్రేయ అంబదాస్ మాయూలూ అలియాస్ రాజ్‌దత్, మహారాష్ట్ర 12.తోగ్డాన్ రింపోచ్, లడఖ్ 13.చంద్రేశ్వర్ ప్రసాద్ ఠాకూర్, బీహార్ 14.ఉషా ఉతప్, పశ్చిమ బెంగాల్ 15. విజయ్‌కాంత్ (మరణానంతరం), తమిళనాడు 16.కుందన్ వ్యాస్, మహారాష్ట్ర 17.ప్యారేలాల్ శర్మ

**పద్మశ్రీ**

దేశ వ్యాప్తంగా 110 మందికి పద్మశ్రీ అవార్డులు దక్కాయి. తెలంగాణకు చెందిన ఐదుగురు ఏపీకి చెందిన ఒకరు పద్మశ్రీ అవార్డులకు ఎంపికయ్యారు.

వేలు ఆనందచారి(కళలు-తెలంగాణ),దాసరి కొండప్ప (కళలు-తెలంగాణ),గడ్డం సమ్మయ్య(కళలు- తెలంగాణ), కేతావత్ సోమ్‌లాల్(సాహిత్యం, విద్య- తెలంగాణ),కూరెళ్ల విఠలాచార్య(సాహిత్యం, విద్య- తెలంగాణ)కు పద్మశ్రీ ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా నికి చెందిన హరికథ కళాకారిణి ఉమామహేశ్వరికి పద్మశ్రీ వరించింది. ఇక దేశవ్యాప్తంగా చూస్తే, తొలి మహిళా మావటి పార్వతి బారువా పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. అలాగే అసోంకు చెందిన జగేశ్వర్ యాదవ్‌లతో సహా 34 మందికి ఈ అవార్డును ప్రకటించింది.

**చిరంజీవికి పద్మవిభూషణ్**



అగ్ర నటుడు చిరంజీవి భారత ప్రభుత్వం అందించే రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్‌కు ఎంపికయ్యారు. అక్కినేని నాగేశ్వరావు, ప్రముఖ గాయకుడు బాలసుబ్రహ్మణ్యం తర్వాత ఈ పురస్కారాన్ని అందుకున్న మూడో తెలుగు వ్యక్తిగా చిరంజీవి చరిత్రకెక్కారు. 1978లో వచ్చిన 'పునాదిరాళ్లు'తో చిరంజీవి తన నట జీవితాన్ని ప్రారంభించారు. ఆయనకు 2006లో పద్మభూషణ్ అవార్డు దక్కింది. సుదీర్ఘ సినీ ప్రస్థానంలో కమర్షియల్ సినిమాకు కొత్త భాష్యం చెప్తూ సంచలన విజయాలతో ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు మెగాస్టార్. ఎన్టీఆర్ తర్వాత అంతటి మాస్ ఇమేజ్ సాధించుకున్న వ్యక్తి చిరంజీవి. సినిమాల్లో ఆల్ రౌండర్‌గా ఎదగడమే కాక ఓ ట్రెండ్ సెట్ చేశారాయన. 2006లో ఆంధ్ర యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చింది. రఘుపతి వెంకయ్య పురస్కారం (2016)తోపాటు 3 నందులు, 9 ఫిల్మ్‌ఫేర్ అవార్డులు లభించాయి. ప్రజారాజ్యం పార్టీ స్థాపించి కాంగ్రెస్‌లో విలీనం చేశారు. కేంద్ర మంత్రిగా సేవలందించారు. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి బ్లడ్, ఐ బ్యాంక్‌ల ద్వారా సామాజిక సేవతో మానవత్వం చాటారు.



**వెంకయ్యనాయుడు**

1949 జూలై 1న ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా చవటపాలెంలో జన్మించారు. 1972లో ఉద్ధృతంగా సాగిన జైఆంధ్ర ఉద్యమంతో వెలుగులోకి వచ్చారు. ఆయన నెల్లూరులో జరిగిన ఆందోళనలో చురుగ్గా పాల్గొన్నారు. 1999లో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా, 2014లో మోదీ మంత్రివర్గంలో కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2017 నుంచి 2022 వరకు భారత 13వ ఉప రాష్ట్రపతిగా పనిచేశారు. నెల్లూరులో 'స్వర్ణ భారత్ ట్రస్ట్'ను స్థాపించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**వైజయంతిమాల**

1933, ఆగస్టు 13న చెన్నైలోని తమిళ కుటుంబంలో జన్మించారు. నాట్య కళాకారిణిగా, సినీ నటిగా ఎన్నో అవార్డులు అందుకున్నారు. 1980లో ఎంపీగా ఎన్నికయ్యారు.

**బిందేశ్వర్ పాఠక్**

బీహార్‌లోని వైశాలిలో 1943 ఏప్రిల్ 2న జన్మించారు. సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు. మరుగుదొడ్ల నిర్మాణంపై ఐదు దశాబ్దాలపాటు ఉద్యమించారు. పారిశుద్ధ్య కార్మికుల పట్ల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు. గత ఏడాది ఆగస్టు 15న కన్నుమూశారు.

# భారతరత్న 'కర్పూరీ ఠాకూర్'

**కర్పూరీ ఠాకూర్ బీహార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయం లో ఓ మంత్రి ఆయన ఇంటికి అతిథిగా రాగా ఆయన భార్య వారు నివసిస్తున్న పూరి గుడిసెలో కట్టెల పొయ్యిపై వారికి టీ చేసి ఇచ్చింది. కార్పొరేటర్లే కోట్లరూపాయల ఖరీదైన కార్లలో తిరుగుతున్న నేటి రోజులలో ఇలాంటి సంఘటనను ఊహించ గలమా...? కర్పూరీ ఠాకూర్‌కు దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్న ప్రకటించిన సందర్భంగా ఆయన జీవిత విశేషాలను తెలుసుకుందాం.....**



బీహార్ మాజీ సీఎం, దివంగత నేత కర్పూరీ ఠాకూర్(1924-1988)కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. ఆయన శత జయంతి వేళ దేశ అత్యున్నత పురస్కారానికి ఆయనను ఎంపిక చేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం కర్పూరీ ఠాకూర్ చేసిన కృషికి గుర్తుగా ఆయనకు ఆ పురస్కారం ఇస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొన్నది.

1970వ దశకంలో రెండు సార్లు బీహార్ సీఎంగా పనిచేసిన కర్పూరీఠాకూర్ జననాయక్(జననేత)గా గుర్తింపు పొందారు. రాజకీయంగా అగ్రకులాలు ఆధి పత్యం వహించే బీహార్‌లో ఓబీసీల రాజకీయాలకు ఆయన నాంది పలికారు. మొదటిసారిగా రెండుసార్లు ముఖ్యమంత్రి అయిన కాంగ్రెసేతర నాయకుడు కూడా కర్పూరి ఠాకూరే కావడం విశేషం. భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్న గ్రహీతల్లో ఠాకూర్ 49వ వ్యక్తి.

1924, జనవరి 24న కర్పూరి ఠాకూర్ నాయీ బ్రాహ్మణ కమ్యూనిటీలో జన్మించారు. 1970లో బీహార్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధం విధించిన సీఎంగా ఠాకూర్ గుర్తింపు పొందారు. కర్పూరి ఠాకూర్ జన్మించిన సమస్తిపూర్ జిల్లాలోని గ్రామం పేరును ఆయన మరణాంతరం కర్పూరి గ్రామంగా మార్చారు. యుక్త వయసులో స్వాతంత్ర్య ఉద్యమం వైపు కర్పూరి మళ్లారు. 1942-1945 మధ్య క్విట్ ఇండియా ఉద్యమంలో అరస్టై కొన్ని నెలల పాటు జైలు జీవితం గడి పారు. 1950వ దశకం ప్రారంభంలో జన్ నాయక్ కర్పూరీ ఠాకూర్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 1952లో తొలిసారిగా బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తేజ్ పూర్ నియోజకవర్గం నుంచి సోషలిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. 1967-68 మధ్య రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా సేవలందించారు.

సామాజిక న్యాయం కోసం జన్ నాయక్ కర్పూరీ ఠాకూర్ పరితపించారు. సామాజిక హోదాతో సంబం ధం లేకుండా వనరుల పంపిణీ నిష్పాక్షికంగా జరగాలని ఆయన కోరుకున్నారు. ప్రతి ఒక్కరికి అవకాశాలు లభించే సమాజాన్ని అభివృద్ధి చేయాలని ఆయన కలలు కన్నారు. తన రాజకీయ ప్రస్థానంలో. భారత సమాజాన్ని పట్టి పీడిస్తున్న వ్యవస్థాగత అసమానతలను నిర్మూలించ డానికి ఆయన పట్టుదలతో కృషి చేశారు.

తొలి నుంచి ఆయన కార్మికవర్గం, కూలీలు, చిన్న రైతులు, యువకుల పోరాటాలకు అండగా నిలిచారు. చట్టసభల్లో కార్మికులు, కూలీలు, యువత గళం వినిపించి తిరుగులేని శక్తిగా ఎదిగారు. విద్యకు ఆయన అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. తన రాజకీయ జీవిత మంతా పేదలకు విద్యా సౌకర్యాలను మెరుగుపరచడానికి కృషి చేశారు. స్థానిక భాషలో విద్యా బోధన జరగాలి అని సూచించారు. దీనివల్ల చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు జీవితంలో విజయం సాధించి ఉన్నత స్థానాలకు ఎదుగుతారని ఆయన భావించారు. ముఖ్యమంత్రిగా సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం అనేక చర్యలు అమలు చేశారు.

రిజర్వేషన్లు బలవంతులైన కొన్ని కులాలకే ఉపయోగ పడకుండా, ఎంబిసిలకు, సబ్‌కోటా కూడా ఆయనే కేటా యించి సామాజిక న్యాయ సూత్రాన్ని పాటించారు. కర్పూరీ ఠాకూర్ చేపట్టిన ఈ విధానం దేశవ్యాప్తంగా అమలు కావాలన్న డిమాండ్ మేరకే మండల్ కమిషన్ వచ్చింది. బిసి రిజర్వేషన్లు,మహిళా రిజర్వేషన్లు ప్రవేశ పెట్టిన తొలి ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్. మద్యపానం రద్దు, అణగారిన విద్యార్థులకు ఫీజు రద్దు వంటి వాటితోపాటు, బీహార్‌ను ఆధునికత దిశగా నడిపించే ఆలోచనలెన్నో చేశారు.

**బీహార్‌లో రిజర్వేషన్ల అమలుకు ఆద్యుడు**

స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలో సోషలిస్టు ఉద్యమానికి నాయకత్వం వహించిన రామ్ మనోహర్ లోహియా వంటి వ్యక్తుల నుంచి కర్పూరి ఠాకూర్ స్ఫూర్తి పొందారు. తొలి విడతలో సోషలిస్టు పార్టీ నుంచి సీఎంగా చేసిన ఠాకూర్, రెండో టర్మ్‌లో జనతా పార్టీ సీఎంగా పనిచేశారు. ముంగేరి లాల్ కమిషన్ సిఫారసులను (రాష్ట్రంలో బలహీనవర్గాలకు రిజర్వేషన్లు) అమలు చేసిన సీఎంగా ఠాకూర్ కాలాన్ని ప్రముఖంగా గుర్తుంటుంది. వ్యక్తిగతంగా నిరాడంబరంగా ఉన్న కర్పూరి ఠాకూర్ ఎంతో మందికి స్ఫూర్తి, భారత రాజకీయాల్లో ఆయన భాగస్వామ్యం చెరగని ముద్ర.

**లాలూ, నితీశ్, పాశ్వాన్‌లకు గురువు**

బీహార్‌లో ఓబీసీ రాజకీయాలకు పునాది వేసిన వారి లో కర్పూరి ఠాకూర్ ప్రథములు. లాలూప్రసాద్ యాదవ్, నితీశ్ కుమార్, రాంవిలాస్ పాశ్వాన్ వంటి నేతలకు ఠాకూర్ రాజకీయ గురువు. గొప్ప రాజనీతిజ్ఞుడిగా గుర్తింపు పొందిన కర్పూరి ఠాకూర్ 1988, ఫిబ్రవరి 17న తుదిశ్వాస విడిచారు.

**కర్పూరి జీవితం స్ఫూర్తిదాయకం**

అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి, సమానత్వం, సాధికారత కోసం కర్పూరి ఠాకూర్ తిరుగులేని నిబద్ధతతో పనిచేశారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయకం. విజనరీ నాయకత్వం ద్వారా దేశ సామాజిక-రాజకీయ నిర్మాణంలో ఆయన చెరగని ముద్ర వేశారు. సమ, న్యాయమైన సమాజం కోసం ఆయన చేసిన కృషిని కొనసాగిస్తాం.

\- నరేంద్రమోదీ, ప్రధాన మంత్రి

**భారతరత్న - విశేషాలు**

భారతరత్న పురస్కారం భారతదేశంలో పౌరులకు అందే అత్యుత్తమ పురస్కారం. ఇది జనవరి 2, 1954లో స్థాపించబడింది. ఈ పురస్కారం 1977 జూలై 13 నుండి 1980 జనవరి 26 వరకు జనతా పార్టీ పాలనలో కొద్దికాలం పాటు నిలిపివేయబడింది. భారత రత్న పతకా లను కలకత్తాలోని అలిపోర్ ప్రభుత్వ ముద్రణశాలలో ముద్రిస్తారు. భారతరత్న పురస్కారానికి రాష్ట్రపతికి, ప్రధానమంత్రి మాత్రమే సిఫార్సులు చేసే హక్కు ఉంది.

❍ భారతరత్న పొందిన పౌరులకు 7వ స్థాయి గౌరవం లభిస్తుంది (మొదటి ఆరూ- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, రాష్ట్ర గవర్నర్లు, మాజీ రాష్ట్రపతులు, ఉపప్రధాన మంత్రి, ముఖ్య న్యాయాధీశులు).

❍ సర్వేపల్లి రాధాకృష్ణన్, చక్రవర్తుల రాజగోపాలాచారి, డా.సి.వి.రామన్ 1954లో తొలిసారి ఈ పురస్కా రాన్ని పొందారు. భారత పౌరసత్వం స్వీకరించిన మదర్ థెరీసాకు 1980లో, మరో ఇద్దరు విదేశీయులు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌కు 1987లో, నెల్సన్ మండేలాకు 1990లో ప్రదానం చేశారు.

❍ ప్రఖ్యాత క్రికెట్ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్‌కు తన 40వ యేట ఈ పురస్కారం లభించింది. ఈ పురస్కారం లభించినవారిలో ఇతనే అతి పిన్నవయ స్కుడు, మొట్టమొదటి క్రీడాకారుడు.

❍ ధొండొ కేశవ కర్వేకు 100వ జన్మదినం సందర్భంగా ఈ పురస్కారాన్ని అందజేశారు. జీవించి ఉండగా ఈ పురస్కారం అందుకున్నవారిలో అతి పెద్ద వయస్కుడు.

❍ 1966లో లాల్ బహదూర్ శాస్త్రి మొట్టమొదటి సారి మరణానంతరం ఈ పురస్కారాన్ని పొందాడు.

APPSC, TSPSC Group Exams Special

# భారతీయ సమాజం

**1. ఆధునిక కుటుంబంలో నిధులు**
ఎ. త్వరత్వరగా అధికమవుతున్నాయి
బి. వృద్ధి చెందుచున్నది (పెరుగుచున్నవి)
సి. తగ్గుచున్నవి డి. రెట్టింపు అవుతున్నాయి.

**2. ఒక నాగరికతకు సంబంధించిన వ్యక్తులు ఇతర సంస్కృతులకు సంబంధించిన విలువలను ప్రమాణాలను తమ సంస్కృతిలో కలుపుకునే ప్రక్రియను ఈ విధంగా పిలుస్తారు?**
ఎ. సంస్కృతీకరణం బి. విలీనీకరణం
సి. సర్దుబాటు డి. వైమనస్యత

**3. వెబర్ అవగాహనలో శక్తి, అధికారం రెండింటినీ బంధించేది ఏది?**
ఎ. న్యాయబద్ధం బి. ఉద్యోగిస్వామ్యము
సి.న్యాయబద్ధత , ఉద్యోగస్వామ్యము రెండూనూ
డి. పై వాటిలో ఏదియును కాదు.

**4. ఈ క్రింది వాటిలో వేటి ప్రకారము అంతస్తు సమూహాలు స్థిరీకరింపబడవు?**
ఎ. నివాసగృహాల రకాలు
బి. ఆహారపు అలవాట్లు సి. వినోద కార్యక్రమాలు
డి. సంపదను ఆర్జించుట

**5. భాష అనేది దీనిమొక్క ఉత్పాదకత**
ఎ. సంస్కృతి బి. జైవిక వారసత్వము
సి. ప్రతిభ, సామర్ధ్యము డి. నాగరికత

**6. ఈ క్రింది వాటిలో ఏది సాంఘికీకరణ సాధనం కాదు?**
ఎ. కుటుంబం బి. సమ సమూహం (పీర్ గ్రూప్)
సి. పాఠశాల డి. న్యాయవ్యవస్థ

**7. వృద్ధాప్యము అనేది దీనికి ఉదాహరణ**
ఎ. సాధించిన అంతస్థు బి. ఆపాదిత అంతస్థు
సి. క్షీణీకృత అంతస్థు డి. పైవాటిలో ఏదీ కాదు

**8. ఈ క్రింది వాటిలో సంస్థ ఏది?**
ఎ. కుటుంబం బి. రాజ్యము
సి. మతము డి. పైవన్నీయు

**9. విశ్వజనీన ప్రకార్యవాదం అనే భావనను ప్రతిపాదించిన సమాజ శాస్త్రవేత్త క్రింది వారిలో ఎవరు?**
ఎ. మలినోవ్ స్కీ బి. రాడ్ క్లిఫ్ బ్రౌన్
సి. ఆర్.కె. మర్టన్ డి. ఎమైల్ దుర్ఖీమ్

**10. జజ్‌మాని వ్యవస్థలోని వస్తువులు లేదా సేవల వినిమయం అనేది దీని ప్రకారం జరుగుతుంది.**
ఎ. చట్టం బి. సంప్రదాయం
సి. వస్తువుల విలువ డి. పైవాటిలో ఏదీ కాదు

**11. మనమేమిటో అది మన సంస్కృతి, మనం ఏమి కలిగియున్నామో అది మన నాగరికత అని చెప్పినది ఎవరు?**
ఎ. ఆల్ఫ్రెడ్ ఫుట్జ్ బి. ఆర్.కె. మెర్టన్
సి. మెకైవర్ డి. మాక్స్ వెబర్

**12. పితృవంశీయ సమాజంలో తల్లియొక్క సోదరుడు అతి ప్రధానమైన, ఆచారబద్ధమైన సామాజిక పాత్రను పోషించే సూత్రాన్ని ఈ విధంగా అంటారు?**
ఎ. రక్త బంధుత్వము
బి. వైవాహిక బంధుత్వము
సి. పూరక సంబంధాలు
డి. పరిహాస సంబంధం

**13. సజాతీయ బంధుత్వ వ్యవస్థ అనేది**
ఎ. ఏకవంశానుక్రమము
బి. ద్విపార్శ్వ వంశానుక్రమము
సి. బహుపార్శ్వ వంశానుక్రమము
డి. ఉభయ వంశానుక్రమము

**14. ఈ క్రింది వాటిలో ఏది ఆధునిక కుటుంబం యొక్క లక్షణం కాదు?**
ఎ. ఆర్థిక స్వతంత్ర్యం
బి. మతపరమైన నియంత్రణ క్షీణత
సి. స్త్రీలకు అధిక స్వేచ్ఛ
డి. పెరిగిన ధార్మికపరమైన, మతపరమైన భావన


**15. ఈ క్రింది వాటిలో ఏది సమిష్టి కుటుంబం యొక్క లక్షణం**
ఎ. ఉమ్మడి ఆస్తి బి. ఒకే మతం
సి. ఒకేరకమైన వృత్తి
డి. పరిమాణంలో చిన్నగా ఉండడం

**16. ఒక వ్యక్తి చనిపోయినపుడు, అతని స్థిర, చరాస్తులు ఒకరి నుండి మరొక వ్యక్తికి బదిలీ చేయడానికి ఉపయోగించే పద్ధతులను ఈ విధంగా అంటారు?**
ఎ. వారసత్వం బి. దత్తత
సి. ఆస్తి బదిలీ డి. స్థిరాస్తి బదిలీ

**17. ఒక పురుషుడు ఒకరి కంటే ఎక్కువ మంది అక్కా చెల్లెలను వివాహమాడినట్లయితే దానిని ఈ విధంగా పిలుస్తారు?**
ఎ. దేవర న్యాయము బి. అనులోమ వివాహం
సి. భార్యభగినీ న్యాయ బహుభార్యత్వం
డి. పై వాటిలో ఏదియును కాదు.

**18. స్త్రీ కంటే పురుషుడు ఎక్కువ బలవంతుడు అనే భావన ఒక**
ఎ. నమ్మకము బి. ప్రమాణము
సి. విలువ డి. విధి నిషేధము

**19. మానవ సమాజానికి భాష ప్రధానమైనది ఎందుకనగా?**
ఎ. అది మానవుడు కనుగొన్న నవకల్పన
బి. ఆది సాంఘిక సంబంధాలను సులువు చేస్తుంది
సి. అది మానవుడి అభివ్యక్తి అవసరాన్ని సులువుగా నెరవేరుస్తుంది.
డి. అది ఆటవిక మానవుణ్ణి ఒక మహోన్నత ప్రాణిగా రూపొందించింది.




Group-II Previous Questions

**జవాబులు :**
1)సి 2)బి 3)ఎ 4) ఎ
5) ఎ 6)డి 7)బి 8)డి
9)ఎ 10)బి 11)సి 12)ఎ
13)బి 14)డి 15)డి 16)ఎ
17)సి 18)ఎ 19)బి



Pradeep Kumar

# BITSAT-2024

**దేశంలో ఇంజినీరింగ్,సైన్స్ కోర్సులనందించే ప్రతిష్టాత్మక రాజస్థాన్‌లోని పిలానీలో ఉన్న 'బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్(బిట్స్)'- బిట్‌శాట్ (బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అడ్మిషన్ టెస్ట్)-2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వివరాలు..**

బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్- బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అడ్మిషన్ టెస్ట్ -2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. BITSAT 2024 ప్రవేశ పరీక్ష ద్వారా ఇంటిగ్రేటెడ్ ఫస్ట్ డిగ్రీ ప్రోగ్రాంలలో ప్రవేశాలు కల్పిస్తారు. హైదరాబాద్ క్యాంపస్, పిలానీ క్యాంపస్, కేకే బిర్లా గోవా క్యాంపస్‌లలో ప్రవేశాలు పొందవచ్చు. బీఈ, బీటెక్, బీఫార్మసీ, ఎంఎస్సీ కోర్సుల్లో అడ్మిషన్లు ఉంటాయి. ఎమ్మెస్సీ ప్రోగ్రాంలో ప్రవేశం పొందిన అభ్యర్థులు మొదటి సంవత్సరం తర్వాత ఇంజినీరింగ్ డ్యూయల్ డిగ్రీలో ప్రవేశించే అవకాశం ఉంటుంది.

**బిట్స్ పిలానీ- పిలానీ క్యాంపస్:**
**బీఈ:** కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, మెకానికల్, మాన్యుఫ్యాక్చరింగ్, మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్.
**బీఫార్మసీ**
**ఎంఎస్సీ:** బయోలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్.
**ఎంఎస్సీ:** జనరల్ స్టడీస్.

**బిట్స్ పిలానీ- కేకే బిర్లా గోవా క్యాంపస్:**
**బీఈ:** కెమికల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, మెకానికల్, మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్.
**ఎంఎస్సీ:** బయోలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్.

**బిట్స్ పిలానీ - హైదరాబాద్ క్యాంపస్:**
**బీఈ:** కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, మెకానికల్, మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్.
**బీఫార్మసీ**




**ఎంఎస్సీ:** బయోలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్.

**ముఖ్య సమాచారం :**
**అర్హత:** 75 శాతం మార్కులతో (గ్రూపు సబ్జెక్టుల్లో ఒక్కోదానిలో కనీసం 60 శాతం మార్కులు) ఇంటర్మీడియట్/ 12వ తరగతి (ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్/బయాలజీ) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.

**ఎంపిక ప్రక్రియ:**
బిట్‌శాట్-2024 టెస్టు స్కోర్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

**పరీక్ష విధానం:**
- బిట్‌శాట్-2024 ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు.
- నాలుగు విభాగాలలో పరీక్ష ఉంటుంది. 130 ప్రశ్నలు మొత్తం 390 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. నెగిటివ్ మర్కులుంటాయి.
- బిట్‌శాట్-2024 టెస్టు రెండు సెషన్లలో నిర్వహిస్తారు.
- అభ్యర్థులు రెండు సెషన్లు రాయొచ్చు. రెండింటిలో బెస్ట్ స్కోరునే పరిగణనలోకి తీసుకుంటారు.

**దరఖాస్తు ఫీజు:**
- సెషన్-1, 2 పరీక్షలకు రూ.5400 (పురుషులకు).. రూ.4400 (మహిళలకు)గా నిర్ణయించారు. సెషన్-1కు ఒకసారి హాజరు కావాలను కుంటే రూ. 2900 (మహిళా అభ్యర్థులు), రూ. 3400 (పురుష అభ్యర్థులు) ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. రెండోసారి (సెషన్ 2లో) హాజరయ్యేందుకు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే పురుష అభ్యర్థులకు రూ.2000, మహిళా అభ్యర్థులకు రూ.1500 అదనపు ఫీజు చెల్లించాలి. సెషన్ 2కు మాత్రమే హాజరు కావాలనుకుంటే రూ. 2900 (మహిళా అభ్యర్థికి), రూ.3400 (పురుష అభ్యర్థికి) ఫీజు చెల్లించాలి.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాలి.

**తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:**
- హైదరాబాద్, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం.

**ముఖ్యమైన తేదీలు :**
**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** ఏప్రిల్ 11, 2024.
**దరఖాస్తుల సవరణ తేదీలు:** ఏప్రిల్ 15 నుంచి 19 వరకు అవకాశం కల్పించారు.
**బిట్‌శాట్ ఆన్‌లైన్ టెస్ట్ సెషన్-1:** మే 21 నుంచి మే 26 వరకు నిర్వహిస్తారు.
**బిట్‌శాట్ ఆన్‌లైన్ టెస్ట్ సెషన్-2:** మే 22 నుంచి మే 26 వరకు నిర్వహిస్తారు.
పూర్తి వివరాలకు వెబ్‌సైట్: https://www.bitsadmission.com/

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ


## APPSC గ్రూప్-1, 2 JL, DL

1. కేంద్ర ప్రణాళికా సంఘమును ఎప్పుడు ఏర్పాటు చేసారు?
జ. 1950 జనవరి
2. నాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ముఖ్యమైన నినాదం ఏది?
జ. గరీభీ హఠావో
3. బ్యాంకుల జాతీయీకరణ, రాజాభరణాల రద్దు ఎవరి కాలంలో జరిగింది?
జ. శ్రీమతి ఇందిరాగాంధీ
4. 7వ పంచవర్ష ప్రణాళికా కాలంలో దేశం మొత్తం మీద నూతనంగా జరిగిన పరిణామం ఏది?
జ. ఆర్థిక సంస్కరణలు
5. 1983లో నిమ్న జాతుల అభివృద్ధికై 15 సూత్రాల ప్రగతి పథం ఏ ప్రణాళికా కాలంలో ప్రవేశ పెట్టబడినది?
జ. ఆరవ ప్రణాళిక
6. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ సంస్థను ఏ సంవత్సరంలో స్థాపించడం జరిగింది?
జ. 1974
7. ప్రణాళికల రూపకల్పనలో ముఖ్యపాత్ర వహించేవి?
జ. జిడిపి, జివిఎన్‌డిపి
8. జిల్లాస్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు చేసే పారిశ్రామిక వేత్తలకు సహాయపడుటకు జిల్లా పరిశ్రమ కేంద్రాలను ఏ సంవత్సరంలో స్థాపించారు?
జ. 1978
9. బహుళరాష్ట్ర సహకార సంస్థల చట్టం క్రింద రాష్ట్రంలో 01-07-1949 అప్పట్లో హైదరాబాదులో స్థాపించిన సంస్థ ఏది?
జ. హెచ్‌ఎసిఎ (హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్)
10. సహకార మార్కెటింగ్ సొసైటీలకు అగ్రగామి సంస్థ అయిన 'ఏపి మార్క్‌ఫెడ్' ను ఏ సంవత్సరంలో స్థాపించారు?
జ. 1957
11. ఏ తీర ప్రాంతంలో రివర్ వ్యాలీ ప్రాజెక్టుల్లో భూ సంస్కరణ పథకం చేపట్టబడినది?
జ. మాచ్‌కందు/సీలేరు (విశాఖపట్నం)
12. మానవ వనరులపై చేసే పెట్టుబడిని ఏమంటారు?
జ. మానవ మూలధనం
13. భూమిపై పుట్టే ప్రతి బిడ్డా అభివృద్ధికి కారకుడు అవుతాడు అని పేర్కొన్నది ఎవరు?
జ. ఎడ్విన్ కానన్
14. ఒక వస్తువును ఇచ్చి దానికి బదులుగా కావలసిన మరొక వస్తువును పొందటాన్ని ఏమంటారు?
జ. వినిమయ పద్ధతి (బార్టర్ సిస్టమ్)
15. మణీ అనే పదం ఏ లాటిన్ భాష నుండి పుట్టింది?
జ. మానెటా
16. ద్రవ్యాన్ని యంత్రశాస్త్రంలో 'చక్రం', విజ్ఞానశాస్త్రంలో 'నిప్పు', రాజనీతి శాస్త్రంలో 'ఓటు', అర్థశాస్త్రంలో 'ద్రవ్యం' అని వర్ణించినది ఎవరు?
జ. క్రౌథర్
17. ద్రవ్యం తాత్కాలిక కొనుగోలు శక్తి నిలయం అన్నదెవరు?
జ. మిల్టన్ ఫ్రీడ్‌మన్
18. లోహద్రవ్యం ఎన్ని రకాలు?
జ. మూడు రకాలు
19. కాగితపు ద్రవ్యమును మొదట ఏ దేశంలో ప్రారంభించారు?
జ. చైనా
20. నూటికి నూరుశాతం లోహాన్ని నిల్వగా ఉంచి జారీచేయు ద్రవ్యాన్ని ఏమంటారు?
జ. ప్రాతినిధ్య కాగితపు ద్రవ్యం
21. జారీ చేసిన కాగితపు ద్రవ్యాన్ని బంగారం లేదా వెండిలోకి మార్చుటకు వీలుండే ఆ ద్రవ్యాన్ని ఏమంటారు?
జ. పరివర్తనీయ కాగితపు ద్రవ్యం
22. ద్రవ్యాన్ని కొంత పరిమితికి లోబడిమాత్రమే ఆమోదించే ద్రవ్యాన్ని ఏమంటారు?
జ. పరిమిత చట్టబద్ధ ద్రవ్యం
23. చట్టం ప్రమేయం లేకుండా ఇష్టాన్ని బట్టి కొన్నింటిని ద్రవ్యంగా అంగీకరించేదాన్ని ఏమంటారు?
జ. ఐచ్ఛిక ద్రవ్యం
24. జమా ఖర్చుల లెక్కలను ఏ ద్రవ్య యూనిట్ రూపంలో రాస్తారో ఆ ద్రవ్యాన్ని ఏమంటారు?
జ. ఆవర్జా ద్రవ్యం
25. మనదేశంలో అత్యవసర పరిస్థితులలో జారీచేసే ద్రవ్యాన్ని ఏమంటారు?
జ. ఫియేట్ ద్రవ్యం
26. ద్రవ్య వినిమయ మాధ్యమానికి ప్రాధాన్యత వహించింది ఎవరు?
జ. ఫిషర్
27. ద్రవ్యం విధులను ప్రాథమిక విధులు, గౌణ విధులు, అనుషంగిక విధులుగా వర్గీకరించింది ఎవరు?
జ. కీన్లే
28. చెడు ద్రవ్యం మంచి ద్రవ్యాన్ని తరిమివేయును అని చెప్పినది ఎవరు?
జ. గ్రేషమ్
29. క్రీ.పూ. 600లోనే బాబిలోన్ దేశంలో బ్యాంకులు బ్యాంకు పత్రాలు ఉండేవని పేర్కొన్న ఫ్రెంచ్ రచయిత ఎవరు?
జ. రెవిల్ ఫౌట్
30. అతిప్రాచీనమైన బ్యాంక్ ఆఫ్ వెనిస్ వాణిజ్య బ్యాంకును ఎప్పుడు స్థాపించారు?
జ. 1157లో
31. లక్డీవాలా అధ్యక్షతన పేదరికంపై నిపుణుల కమిటీని ఎప్పుడు నియమించారు?
జ. 1993లో
32. భారతదేశంలో ఆర్థిక సంవత్సరం అంటే?
జ. ఏప్రిల్ 1 నుండి మార్చి 31 వరకు
33. పేదరికపు అంతరం అంటే?
జ. పేదరికపు అంతరం = (దారిద్ర్యరేఖ - బిపిఎల్ ప్రజల సగటు ఆదాయం)/ దారిద్ర్య రేఖ
34. పేదరిక అంతరంను శాతంలో వ్యక్తపరిస్తే......... వస్తుంది.




**చెడు ద్రవ్యం మంచి ద్రవ్యాన్ని తరిమివేయును అన్నది ఎవరు?**

జ. పేదరిక అంతరం సూచీ
35. అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతిని ఎప్పటినుండి ఇస్తున్నారు?
జ. 1969 నుండి
36. ట్రికిల్ డౌన్ సిద్ధాంతమును ఎప్పుడు ప్రతిపాదించారు?
జ. 1970
37. వేతన ఉపాదికి ప్రాధాన్యత ఇచ్చిన వారు?
జ. నీలకంఠ రాత్
38. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎప్పుడు ప్రారంభించారు?
జ. 2009 అక్టోబరు 2
39. పట్టణ ప్రాంత సౌకర్యాలను గ్రామాలలో కల్పించడాన్ని ఏమంటారు?
జ. రూర్బన్ మిషన్
40. 2022 నాటికి పట్టణాల్లో పేదలందరికీ ఇంటి నిర్మాణానికి ఉద్దేశించినది?
జ. ప్రధానమంత్రి ఆవాస్ యోజన
41. జాతీయ సామాజిక సహాయక పథకం ఎప్పుడు ప్రారంభించారు?
జ. 1995
42. ప్రధానమంత్రి జనధన్ యోజన పథకం ఎప్పటినుండి అమలులోకి వచ్చింది?
జ. 2014 ఆగష్టు 28
43. విద్యార్థులకు వక్తృత్వం, నటన వంటి విద్యేతర అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు వీలుగా 'విద్యాంజలి పథకాన్ని' ఎప్పుడు ప్రారంభించారు?
జ. 2016 జూన్ 16న
44. ఉత్పత్తి కార్యకలాపాలను ఒక కేంద్ర అధికార సంస్థ నడుపుతుయే ప్రణాళిక అన్నది?
జ. హేయక్
45. జాతీయ అభివృద్ధి మండలి ఎప్పుడు ఏర్పడింది?
జ. 1952 ఆగష్టు 6
46. మనదేశంలో వార్షిక ప్రణాళికల కాలం ఎప్పుడెప్పుడు?
జ. 1966-69 మరియు 1990-92
47. సూచనాత్మక స్వభావం కలిగిన ప్రణాళిక ఏది?
జ. 8వ ప్రణాళిక
48. తొలిసారిగా రూపాయి మూల్య విహీనీకరణ జరిగింది ఎప్పుడు?
జ. 1949లో
49. పేదరికపు ప్రణాళికగా పిలువబడేది ఏది?
జ. 5వ ప్రణాళిక
50. శివరామన్ కమిటి సిఫార్సులపై నాబార్డ్ ఎప్పుడు ఏర్పడినది?
జ. 1982లో
51. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికై యుఎస్‌ఏ టెన్నిస్ వ్యాలీ అథారిటీని ఎప్పుడు ప్రారంభించినది?
జ. 1933
52. గాడ్గిల్ ఫార్ములాను ఎప్పటినుండి అనుసరించారు?
జ. 1969
53. అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాలలో జిడిపిలో వ్యవసాయం వాటా ఎంత?
జ. 2%
54. అధిక దిగుబడినిచ్చే వంగడాల కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
జ. 1966
55. 8వ ప్రణాళికలో గరిష్ట వ్యవసాయ వృద్ధి ఎంత?
జ. 4.8%
56. 2010-11నాటికి భారతదేశంలో సగటు కమతం ఎంత?
జ. 1.15 హెక్టార్లు
57. ఆంధ్రప్రదేశ్‌లో భూగరిష్ట పరిమితి చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?
జ. 1975 జనవరి 1న
58. 3వ ప్రణాళిక ముసాయిదాను రూపొందించినది?
జ. అశోక్ మెహతా
59. గంగా కళ్యాణ్ యోజనను ఎప్పుడు ప్రారంభించారు?
జ. 1997-98
60. సామాజిక అభివృద్ధి పథకం ఎప్పుడు స్థాపించారు?
జ. 1952
61. భారతదేశంలో ప్రణాళికా విరామం ఎప్పుడెప్పుడు జరిగింది?
జ. 1966-69, 1990-92
62. 1950-51లో ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎంత?
జ. 50.8 మిలియన్ టన్నులు
63. లీడ్ బ్యాంక్ పథకంను ఎప్పుడు ప్రారంభించారు?
జ. 1969లో
64. సమగ్ర పంటల భీమా పథకంను ఎప్పుడు ప్రారంభించారు?
జ. 1985లో
65. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ఎవరి అధ్యక్షతన ఆమోదించబడినది?
జ. నరేంద్రమోడీ
66. వ్యవసాయ ఉత్పత్తుల (గ్రేడింగ్ మార్కెటింగ్) చట్టంను ఎప్పుడు ప్రారంభించారు?
జ. 1937
67. ప్రామాణిక కొలతల చట్టమును ఎప్పుడు ప్రారంభించారు?
జ. 1939
68. భారత ప్రభుత్వం వ్యవసాయ గణాంకాలను మొదటిసారిగా ఎప్పుడు నిర్వచించింది?
జ. 1970-71లో
69. బ్రిటన్ ఉడ్స్ అంటే?
జ. ఐఎంఎఫ్, ఐబిఆర్‌డి



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering
College, Angallu

### రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. తెలుగు పత్రికలలో విద్యకు సంబంధించిన అనుబంధాలలో ప్రత్యేక స్థానం పొందిన 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీఎస్పీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగలఅధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ'ఇమెయిల్ (suryaapragna71@gmail.com) కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC
### గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

**1. క్రింది వానిని పరిశీలింపుము**
**ప్రతిపాదన (ఎ) - శుక్రగ్రహం మీద జీవి నివసించి ఉండడం అసాధ్యము.**
**కారణం (ఆర్) - శుక్రుని వాతావారణం అంతా దాదాపు కార్బన్ డై ఆక్సైడ్ వాయువుచే నిండి ఉంది.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

**2. క్రింది వాటిని సరియైనవి గుర్తించండి?**
1. బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం ఎ. జార్జ్ లెమిట్రి
2. నిహారిక పరికల్పన సిద్ధాంతం బి. లిటిల్‌టన్
3. గ్రహకాల పరికల్పన సిద్ధాంతం సి. టిసి చాంబర్లీన్
4. ద్వి నక్షత్ర పరికల్పన సిద్ధాంతం డి. లాప్లేస్
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-ఎ, 2-డి, 3-సి, 4-బి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-ఎ, 2-సి, 3-బి, 4-డి

**3. హేలీ అనే తోకచుక్క ఎన్ని సం.లకు కనిపిస్తుంది?**
1. 56 సం.లు 2. 66 సం.లు
3. 76 సం.లు. 4. 86 సం.లు.

**4. క్రింది వానిని జతపరుచుము**
1. గాడ్ ఆఫ్ ది స్కై ఎ. గురుడు
2. గాడ్ ఆఫ్ అగ్రికల్చర్ బి. అంగారకుడు
3. గాడ్ ఆఫ్ వార్ సి. శని
4. రూలర్ ఆఫ్ గాడ్ & హెవెన్ డి. వరుణుడు
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
3. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
4. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

**5. శుక్రగ్రహం గురించి సరైన అంశాలను గుర్తించుము.**
ఎ. దీనిని ఉదయతార, సంధ్యతార అని పిలుస్తారు.
బి. పరిభ్రమణ కాలం కన్నా భ్రమణ కాలం ఎక్కువగా ఉన్న గ్రహం
సి. ఉపగ్రహాలు లేనటువంటి గ్రహం
డి. యుద్ధ దేవునిగా పేర్కొంటారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి, డి

**6. అత్యంత ప్రకాశవంతమైన నక్షత్రం ఏది?**
1. సిరియస్-ఎ 2. బెటిల్ గ్లిక్స్
3. ప్రాక్సీమా సెంటారియా 4. యాకుట్స్

**7. క్రింది వాటిని పరిశీలింపుము**
**ప్రతిపాదన(ఎ)-చంద్రునియొక్క ఒకవైపు ఉన్న ప్రాంతం మాత్రమే ఎల్లపుడు భూమికి ఎదురుగా ఉంటుంది.**
**కారణం(ఆర్) - చంద్రుని భ్రమణం, పరిభ్రమణ కాలాలు సమానంగా ఉంటాయి.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

**8. క్రింది వాటిని జతపరుచుము**
1. సముద్రానికి దేవత ఎ. యముడు
2. స్వర్గానికి దేవత బి. శని
3. వ్యవసాయంకు దేవత సి. గురుడు
4. మరణానికి దేవత డి. వరుణుడు
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
3. 1-డి, 2-బి, 3-ఎ, 4-సి
4. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

**9. శనిగ్రహం గూర్చి సరికాని అంశం ఏది?**
1. సుందరమైన వలయాలు గల గ్రహం
2. అత్యల్ప సాంద్రత గల గ్రహం
3. దీనినే రూలర్ ఆఫ్ గాడ్&హెవెన్ అని అంటారు.
4. ఆరెంజ్ వర్ణంలో ఉంటుంది.

**10. క్రింది ప్రవచనాలను పరిశీలించి సరియైన దానిని గుర్తించండి.**
ఎ.నక్షత్రాలలో అధికశాతంలో ఉన్న వాయువు హైడ్రోజన్
బి. నక్షత్రాలకు జన్మస్థలాలుగా నిహారికలు
సి.నక్షత్రంలోని పదార్థం అంతరించిపోవడాన్నే బ్లాక్‌హోల్ అంటారు.
డి. అతి ప్రకాశవంతమైన నక్షత్రం - డాగ్ స్టార్
1. ఎ,బి,సి మరియు డి 2. ఎ,బి,సి
3. ఎ మరియు సి 4. బి మరియు సి

**11. ఉపగ్రహాలు లేని గ్రహాలను గుర్తించుము.**
1. బుధుడు - గురుడు 2. బుధుడు - శుక్రుడు
3. శుక్రుడు - గురుడు 4. కుజుడు - బుధుడు

**12. విశ్వంను అధ్యయనం చేయు శాస్త్రం**
ఎ. అస్ట్రానమి బి. కాస్మాలజి
సి. ఓరాలజి డి. ఏవియేషన్
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ప్రైవేవీ కాదు

**13. క్రింది వాటిని జతపరుచుము**
1. కాంతి సంవత్సరము ఎ. 250 మిలియన్ సం.
2. కాస్మిక్ సంవత్సరము బి. 149.5 మి.కి.మీ.
3. పార్సెక్ సి. 9.3×1012 కి.మీ.
4. ఆస్ట్రనామికల్ యూనిట్ డి. 3.26 కాంతి సంవత్సరాలు
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-సి, 2-ఎ, 3-డి, 4-బి


**14. క్రింది వాటిని పరిశీలింపుము**
**ప్రతిపాదన (ఎ) - శని గ్రహంను అందమైన గ్రహం గా పేర్కొంటారు.**
**కారణం (ఆర్) - శనిగ్రహం చుట్టూ దుమ్ము, ధూళి రేణువులతో కూడిన 3 అందమైన వలయాలు అలంకరణ వస్తువులు వలె ఏర్పడి ఉన్నాయి.**
1.(ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2.(ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3.(ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
4.(ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

**15. ఆస్టరాయిడ్స్‌కి, తోకచుక్కలకి మధ్యగల తేదాలకు సంబంధించి క్రింది ప్రవచనాలను పరిశీలింపుము.**
**ఎ.ఆస్టరాయిడ్స్ అనేవి శిలామయమైన ఉల్కాపాతాలు కాగా, తోకచుక్కలు అనేవి శిలామయమైన మరియు లోహాలతో కూడిన ఘనస్థితిలోని వాయు పదార్థాలు.**
**బి.తోకచుక్కలు అనేవి మెరుస్తున్న తోక లాంటి భాగాన్ని కలిగి ఉండగా, ఆస్టరాయిడ్స్ ఇలాంటి నిర్మాణాలు కలిగి ఉండవు.**
**సి.ఆస్టరాయిడ్స్ గురు, అంగారక గ్రహాల మధ్య సూర్యునిచుట్టూ పరిభ్రమించే, తోకచుక్కలు సూర్యుని చుట్టూ దీర్ఘ వృత్తాకార కక్ష్యలో పరిభ్రమించేవి.**
**డి.అతిచిన్న ఆస్టరాయిడ్ హెర్మ్స్, ప్రధానమైన తోకచుక్క హేలీ**
పైన తెలిపిన వాటిలో నిజమైన దానిని గుర్తింపుము.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**16. క్రింది వాటిని జతపరుచుము**
గ్రహాలు మారుపేర్లు
1. వరుణుడు ఎ. గతి తప్పిన గ్రహము
2. ఇంద్రుడు బి. నిర్మాణుష్య గ్రహము
3. గురుడు సి. గ్యాస్ జెయింట్
4. బుధుడు 4. అపోలో
1, 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**17. క్రింది వానిలో సరికాని అంశంను గుర్తించండి.**
1. అత్యధిక ఆత్మభ్రమణ కాలం గల గ్రహం - శుక్రుడు
2. అత్యల్ప పరిభ్రమణ కాలం గల గ్రహం-యురేనస్
3. భ్రమణ, పరిభ్రమణ కాలాలు దాదాపు సమానంగా గల గ్రహం - బుధుడు
4. అత్యల్ప సాంద్రత గల గ్రహం - శని

**18. భూమికి అతి సమీపంలో ఉన్న రెండవ నక్షత్రం**
1. ప్రాక్షిమా సెంటారియా 2. బెటిల్ గ్లక్స్
3. సూర్యుడు 4. సిరియస్-ఎ




## విశ్వం - సౌరకుటుంబం

**19. క్రింది వాటిని పరిశీలింపుము**
**ప్రతిపాదన (ఎ) - అంగారకుడి గ్రహాన్ని డస్ట్ ప్లానెట్ అని పిలుస్తారు.**
**కారణం (ఆర్) - గ్రహంపై తరచు అగ్ని పర్వత విస్ఫోటనాలు సంభవించడం వలన**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
3. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

**20. భూమికి సంబంధించి సరియైన ప్రవచనాలను గుర్తించండి.**
ఎ. ఇది అత్యంత సాంద్రత గల గ్రహం (5.5 గ్రా/సిసి)
బి. భూమి వయస్సు దాదాపు 4.5 బిలియన్ సం.లు
సి. భూగోళ సగటు ఉష్ణోగ్రతలు 14.5 సెంటీగ్రేడ్
డి. భూమి యొక్క కక్ష్య పొడవు 965 మి.కి.మీ.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి, డి

**21. క్రింది వాటిని జతపరుచుము**
1. వాయు పరికల్పన సిద్ధాంతము ఎ.ఆట్టోమన్ & స్మిమిడ్
2. తరంగ పరికల్పన సిద్ధాంతము బి. హెూయల్
3. సూపర్‌నోవా సిద్ధాంతము సి. జోన్స్ & జెఫ్రిన్
4. ఉల్కాపాత సిద్ధాంతము డి. ఇమాన్యూల్ కాంట్
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

**22. శుక్రగ్రహం గురించి సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. దీనినే ఉదయతార, సంధ్యాతార అని పిలుస్తారు.
బి. గ్రీకులు అందమైన దేవతగా పరిగణిస్తారు.
సి. దీనిని వేగుచుక్క అని పిలుస్తారు
డి. భూమి యొక్క కవల అని పిలుస్తారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**23. గ్రహాల రాజు అని ఈ క్రింది వాటిలో ఏ గ్రహాన్ని అంటారు?**
1. గురుడు 2. శుక్రుడు 3. భూమి 4. అంగారకుడు

**24. క్రింది వానిలో సరికాని జత ఏది?**
1. శనిగ్రహం - టైటాన్ 2. అంగారకుడు - చరాన్
3. గురుగ్రహం - గనిమెడ
4. వరుణుడు-మిరిండా

**25. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - సూర్యుని కాంతి మండలం వద్ద ఉష్ణోగ్రత 60000 సెం.గ్రే. ఉంటుంది.
కారణం (ఆర్) - ఈ భాగంలో ఉన్న నల్లటి కాంతిహీనమైన మచ్చలను సూర్యాంకాలు అంటారు.
1. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
2. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
4. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.

**26. క్రింది వానిలో వేటిని అతిథి నక్షత్రాలు అంటారు?**
1. తోకచుక్కలు 2. నిహారికలు
3. ఆస్టరాయిడ్స్ 4. ఉల్కలు

**27. క్రింది వాటిని జతపరుచుము**
గ్రహాలు కనుగొన్న శాస్త్రవేత్త
1. శని ఎ. గెలీలియో
2. వరుణుడు బి. విలియం హెర్షల్
3. ఇంద్రుడు సి. జోహన్ గాల్
4. ప్లూటో డి. క్లయిడ్ టామ్ బాగ్
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**28. సౌరకుటుంబంలో పరిమాణం రీత్యా గ్రహాల అవరోహణ క్రమంను గుర్తించండి.**
1. గురుడు, బుధుడు, శని, యురేనస్
2. జూపిటర్, శని, యురేనస్, నెప్ట్యూన్
3. గురుడు, యురేనస్, శని, నెప్ట్యూన్
4. జూపిటర్, యురేనస్, నెప్ట్యూన్, శని

**29. ఈ క్రిందిం వాటిలో సరియైన జతకానిది ఏది?**
1. రెడ్ ప్లానెట్ - అంగారకుడు
2. స్టార్ ప్లానెట్ - గురుడు
3. రింగ్డ్ ప్లానెట్ - వరుణుడు
4. గోల్డెన్ ప్లానెట్ - శని

**30. క్రింది ప్రవచనాలలో సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. భూకేంద్రక సిద్ధాంతంను క్రీ.శ. 140లో టాలమీ అనే శాస్త్రవేత్త కనుగొన్నారు.
బి. సూర్యకేంద్రక సిద్ధాంతం క్రీ.శ. 1543లో నికోలస్ కోపర్నికస్ ప్రతిపాదించారు.
సి. విశ్వంలో అతిపెద్ద గెలాక్సీ హైడ్రా
డి. విశ్వం 97% శూన్య ప్రదేశంచే నిండి ఉంది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
సి. ఎ,బి మరియు సి డి. ఎ,బి,సి,డి

**జవాబులు :**
1)1, 2)2, 3)3, 4)4, 5)3, 6)1, 7)2, 8)4, 9)3, 10)1, 11)2, 12)1, 13)4, 14)1, 15)4, 16)3, 17)2, 18)1, 19)2, 20)4, 21)3, 22)4, 23)1, 24)2, 25)3, 26)4, 27)1, 28)2, 29)3, 30)4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# విద్య, ఉద్యోగ సమాచారం




**యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఇంటర్వ్యూ తేదీలు**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సివిల్ సర్వీసెస్ 2023 పోస్టులకు ఇంటర్వ్యూ తేదీలను యూపీఎస్సీ విడుదల చేసింది. ఫేజ్-2 కింద ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తారు. ఎంపికైన అభ్యర్థులకు ఫిబ్రవరి 19 నుంచి మార్చి 15 వరకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తారు. 2023 డిసెంబర్‌లో ఫేజ్-1 జాబితా వెలువడిన సంగతి తెలిసిందే. ఫేజ్ 2 జాబితాలో అభ్యర్థుల రోల్ నంబర్, ఇంటర్వ్యూ తేదీ, సమయం వివరాలను యూపీఎస్సీ వెల్లడించింది. ఇందుకు సంబంధించిన ఇ-సమన్ లెటర్లు త్వరలో వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నట్లు కమిషన్ ప్రకటించింది.

**తెలంగాణ కామన్ ఎంట్రెన్స్ టెస్టుల తేదీలు**

2024-25 విద్యాసంవత్సరానికి కామన్ ఎంట్రెన్స్ టెస్టుల తేదీలను తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రకటించింది. ఉమ్మడి ప్రవేశ పరీక్షలు మేలో ప్రారంభం అవుతాయి. మే 9 నుంచి 11 వరకు ఎంసెట్ ఇంజినీరింగ్ కోర్సులకు ఎంట్రెన్స్ పరీక్ష జరుగనున్నది. మే 12, 13 తేదీల్లో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ ప్రవేశ పరీక్ష జేఎన్టీయూ హైదరాబాద్ ఆధ్వర్యంలో జరుగనున్నది. ఈసెట్ ప్రవేశ పరీక్ష ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో మే 6వ తేదీన పరీక్ష నిర్వహిస్తారు. బీఈడీ కోర్సుల్లో ప్రవేశం కోసం ఉద్దేశించిన టీఎస్ ఎడ్ సెట్ పరీక్ష మే 23న జరుగుతుంది.

టీఎస్ లా సెట్ ఎంట్రెన్స్ టెస్ట్ జూన్ 3న జరుగనుండగా, లాసెట్, పీజీ ఎల్‌సెట్‌లను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తుంది. ఐసెట్ ప్రవేశ పరీక్ష జూన్ 4, 5 తేదీల్లో కాకతీయ యూనివర్సిటీ నిర్వహణలో జరుగుతుంది. ఎంటెక్, ఎం ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశం కోసం ఉద్దేశించిన పీజీఈసెట్ పరీక్ష జూన్ 6 నుంచి 8 తేదీల మధ్యలో నిర్వహించనున్నారు. హైదరాబాద్ జేఎన్టీయూ ఆధ్వర్యంలో ఈ కామన్ ఎంట్రెన్స్ టెస్టులు జరగనున్నాయి. బీపీఎడ్, డీపీఎడ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పీఈసెట్ పరీక్ష జూన్ 10 నుంచి 13వ తేదీల మధ్యలో నిర్వహిస్తారు. ఈ ఎంట్రెన్స్ టెస్టును శాతవాహన యూనివర్సిటీ నిర్వహిస్తుంది.

**ఏపీ టెట్- 2024 నోటిఫికేషన్**

త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోన్న నేపథ్యంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. ఈ మేరకు విద్యాశాఖ మార్గ దర్శకాలు జారీ చేసింది. 2022, 2023 సంవత్సరాల్లో డీఈడీ, బీఈడీ పూర్తిచేసిన వారికి కూడా త్వరలో విడుదల చేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్‌లో అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో టెట్ నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2022 ఆగస్టులో చివరిసారిగా టెట్ నోటిఫికేషన్ జారీ చేశారు. నాడు టెట్‌కు దాదాపు 4.50 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా దాదాపు 2 లక్షల మంది అర్హత సాధించారు. ఈసారి సుమారు 5 లక్షల మంది టెట్ రాసే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. త్వరలో టెట్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది.

**పేపర్-1, పేపర్ 2 అర్హతల సవరణ..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) రాసేందుకు అర్హతలను సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఒకటి నుంచి 5 తరగతులకు బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్స్‌కు నిర్వహించే టెట్-1 పేపర్ పరీక్ష, ఆరు నుంచి పదో తరగతి వరకు బోధించేందుకు నిర్వహించే పేపర్ 2 పరీక్షకు హాజరయ్యేందుకు అర్హతలను సవరించింది. రెండేళ్ల డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (DELED), నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (BELED) చేసిన వారు మాత్రమే పేపర్ 1 పరీక్ష రాసేందుకు అర్హులని పేర్కొంది. ఇంటర్మీడియట్, తత్సమాన విద్యార్హతలో ఓసీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలనే నిబంధన పెట్టింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు 5 శాతం మినహాయింపు నిచ్చి, 45 శాతం మార్కులు ఉంటే సరిపోతుందని పేర్కొంది. బీఈడీ చేసిన వారు కూడా ఎస్జీటీ పోస్టులకు అర్హులేనంటూ జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి 2018లో ఇచ్చిన నోటిఫికేషన్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసి నందున ఈ సవరణ ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. టెట్ పరీక్ష నిర్వహణ వ్యయాన్ని కూడా అభ్యర్థుల దరఖాస్తు ఫీజుల నుంచే భరించాలని ఈ సందర్భంగా సూచించింది.

టెట్ పేపర్ - 2 కు హాజరయ్యే ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ అభ్యర్థులకు డిగ్రీలో అర్హత మార్కులను 40 శాతానికి కుదించారు. అయితే ఈ ఒక్కసారికి మాత్రమే ఈ మినహాయింపు ఇస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

**డిగ్రీ కాలేజీల్లో కొత్తగా మరో 50 పోస్టులు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో గతేడాది డిసెంబర్ 30న 240 లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. తాజా ఈ పోస్టుల సంఖ్యను పెంచుతూ ఏపీపీఎస్సీ ప్రకటన వెలువరించింది. కొత్తగా మరో 50 పోస్టులను కలిపింది. దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 290కి చేరింది. ఈ పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం అయ్యింది. సంబంధిత స్పెషలైజేషన్‌లో డిగ్రీలో ఉత్తీర్ణత పొందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. నెట్/ స్లెట్/ సెట్ ఉత్తీర్ణులై ఉండాలి. అర్హులైన అభ్యర్థులు జనవరి 24వ



తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుదారుల వయో పరిమితి 2023 జులై 1 నాటికి 42 ఏళ్లకు మించకుండా ఉండాలి. ఎస్సీ/ఎస్టీ/ బీసీ/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్ళ, దివ్యాంగులకు పదేళ్లు, ఎక్స్‌సర్వీస్‌మెన్, ఎన్‌సీసీ కేటగిరికి చెందినవారికి మూడేళ్లు చొప్పున వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

అభ్యర్థులు దరఖాస్తు రుసుం కింద రూ.250తో పాటు ప్రాసెసింగ్ ఫీజు రూ.120 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ/ఎస్టీ/బీసీ/దివ్యాంగులు/ఎక్స్‌సర్వీస్‌మెన్, తెల్లరేషన్ కార్డు కలిగిన మహిళలకు ప్రాసెసింగ్ ఫీజు నుంచి మినహాయింపు ఉంటుంది. మిగతా అందరూ రూ.370 లు అప్లికేషన్ ఫీజు కింద చెల్లించాలి. కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్, ధ్రువపత్రాల పరిశీలన తదితరాల ఆధారంగా ఎంపిక చేస్తారు. రాత పరీక్ష ఏప్రిల్/ మే, 2024లో ఉంటుంది.

**పరీక్ష విధానం**

డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష ఉంటుంది. ప్రశ్నాపత్రం ఆబ్జెక్టివ్ రూపంలో ఉంటుంది. మొత్తం 450 మార్కులకు పరీక్ష ఉంటుంది. రెండు పేపర్లకు పరీక్ష ఉంటుంది. పేపర్- 1 150 ప్రశ్నలకు 150 మార్కులకు ఉంటుంది. ఇందులో జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీ (డిగ్రీ స్టాండర్డ్) నుంచి ప్రశ్నలు అడుగుతారు.150 నిమిషాల్లో పరీక్ష రాయాల్సి ఉంటుంది. పేపర్- 2 పరీక్ష అభ్యర్థులు ఎంచుకున్న సబ్జెక్టుపై ఉంటుంది. 150 ప్రశ్నలకు 300 మార్కులకు 150 నిమిషాల్లో పరీక్ష పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రతి తప్పు సమాధానానికి 1/3 నెగెటివ్ మార్కు ఉంటుంది.

**తెలంగాణ స్టాఫ్‌నర్సు పోస్టుల తుది జాబితా విడుదల**

తెలంగాణ స్టాఫ్ నర్సుల పోస్టులకు ఎంపికైన వారి తుది జాబితాను రాష్ట్ర వైద్య, ఆరోగ్యసేవల రిక్రూట్‌మెంట్ బోర్డు జనవరి 28 ప్రకటించింది. వైద్య, ఆరోగ్యశాఖలో మొత్తం తొమ్మిది విభాగాల్లో 6,956 మంది ఎంపికయ్యారు. ఈ మేరకు స్టాఫ్‌నర్సుల మెరిట్ జాబితాను రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. వైద్య విద్య డైరెక్టరేట్ (డీఎంఈ) పరిధిలోని వివిధ ఆసుపత్రులు, గురుకులాల్లో స్టాఫ్‌నర్సు పోస్టుల భర్తీకి దాదాపు 40 వేల మందికి పైగా దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే. వీరందరికీ గత ఏడాది ఆగస్టు 2న రాతపరీక్ష నిర్వహించారు. రిజర్వేషన్, జోన్లవారీగా ఎంపికైన అభ్యర్థుల వివరాలతోపాటు, కటాఫ్ ర్యాంకులు, మార్కుల వివరాలను కూడా బోర్డు వెల్లడించింది. కొత్తగా ఎంపికైన స్టాఫ్‌నర్స్‌లకు జనవరి 31న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నారు.

**ఎన్‌పీసీఐఎల్‌లో పోస్టుల భర్తీ**

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పీసీఐఎల్)లో అసిస్టెంట్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది. వివరాలు..

స్టయిఫండరీ ట్రెయినీ/ సైంటిఫిక్ అసిస్టెంట్ మొత్తం ఖాళీలు: 53

విభాగాలు: మెకానికల్, ఎలక్ట్రికల్, ఫిజిక్స్ తదితరాలు

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

చివరితేదీ: ఫిబ్రవరి 14,2024.

వివరాలకు వెబ్‌సైట్: https://www.npcilcareers.co.in

**డీఆర్‌డీవోలో జేఆర్‌ఎఫ్ పోస్టులు**

డీఆర్‌డీవో పరిధిలోని డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై ఆల్టిట్యూడ్ రీసెర్చ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

పోస్టులు: జేఆర్‌ఎఫ్, రీసెర్చ్ అసోసియేట్

మొత్తం ఖాళీలు: 14

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

ఇంటర్వ్యూ తేదీ: ఫిబ్రవరి 15,2024.

వెబ్‌సైట్: https://drdo.gov.in

**హెచ్‌సీఎల్‌లో ఇంజనీర్ ట్రెయినీ పోస్టులు**

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ (హెచ్‌సీఎల్)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రెయినీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

మొత్తం ఖాళీలు: 40

అర్హతలు: కనీసం 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణత. గేట్ స్కోర్ ఉండాలి.

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

చివరితేదీ: ఫిబ్రవరి 19, 2024.

వెబ్‌సైట్: https://www.hindustancopper.com

**ఎన్‌సీఈఆర్‌టీలో 170 ఉద్యోగాలు**

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రెయినింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ)లో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

మొత్తం ఖాళీలు: 170

పోస్టులు: అసిస్టెంట్ ఎడిటర్, ప్రూఫ్ రీడర్, డీటీపీ ఆపరేటర్.

అర్హతలు: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ డిప్లొమా/సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణత

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

ఇంటర్వ్యూ తేదీలు: ఫిబ్రవరి 1 నుంచి 3 మధ్య

వెబ్‌సైట్: https://ncert.nic.in

**యూపీఎస్సీలో 121 స్పెషలిస్ట్, సైంటిస్ట్ పోస్టులు**

అసిస్టెంట్ ఇండస్ట్రియల్ అడ్వైజర్, సైంటిస్ట్-బి, అసిస్టెంట్ జువాలజిస్ట్, స్పెషలిస్ట్ గ్రేడ్-III తదితర పోస్టుల భర్తీకి భారత ప్రభుత్వరంగ సంస్థ అయిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టులను బట్టి సంబంధిత విభాగంలో ఎంబీబీఎస్/ డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి. రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ఎంపిక ఉంటుంది.

మొత్తం పోస్టులు : 121

అర్హతలు : పోస్టులను బట్టి సంబంధిత విభాగంలో ఎంబీబీఎస్/ డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

వయసు: 35 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక : రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.25

దరఖాస్తు : ఆన్‌లైన్‌లో

చివరి తేది: ఫిబ్రవరి 01,2024.

వెబ్‌సైట్ : https://www.upsc.gov.in/

**న్యూ ఇండియా అస్యూరెన్స్‌లో 300 పోస్టులు**

300 అసిస్టెంట్ పోస్టుల భర్తీకి భారత ప్రభుత్వ పరిధిలోని ది న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

అర్హతలు: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

వయస్సు: 21-30 ఏళ్ల మధ్య ఉండాలి.

చివరితేదీ: ఫిబ్రవరి 15,2024.

వెబ్‌సైట్: https://www.newindia.co.in

**భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌లో 361 పోస్టులు**

వివిధ విభాగాలలో 361 పోస్టుల భర్తీకి భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టులను బట్టి సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్/ బీఎస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎంఈ, ఎంటెక్, ఎంబీఏ, ఎంఎస్ డబ్ల్యూ, డిప్లొమా ఇన్ పీజీ, సీఏ/ ఐసీడబ్ల్యూఏ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం కలిగి ఉండాలి. అర్హతలు గల అభ్యర్థులు ఫిబ్రవరి 17, 18, 21, 22, 25వ తేదీలలో ఇంటర్వ్యూకి హాజరు కావొచ్చు.

పోస్టులు : ప్రాజెక్ట్ ఇంజినీర్, ప్రాజెక్ట్ ఆఫీసర్, ఆఫీస్ అసిస్టెంట్

విభాగాలు : మానవ వనరుల విభాగం, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, సివిల్, కెమికల్, ఎలక్ట్రికల్, ఫైనాన్స్ తదితరాలు

పని ప్రదేశం : హైదరాబాద్, బెంగళూరు, భానూర్, విశాఖపట్నం, కొచ్చి, ముంబయి

వయస్సు : 28 ఏళ్లకు మించకూడదు.

ఎంపిక : అకడమిక్ మార్కులు, పని అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.

దరఖాస్తు ఫీజు : ప్రాజెక్ట్ ఇంజినీర్/ ప్రాజెక్ట్ ఆఫీసర్ పోస్టులకు రూ.300. ఇతర పోస్టులకు రూ.200. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఈఎస్ఎం అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంది.

దరఖాస్తు : ఆన్‌లైన్‌లో

ఇంటర్వ్యూ తేదీలు:

ఫిబ్రవరి 17, 21, 25 తేదీల్లో నిర్వహిస్తారు

వేదిక: బీడీఎల్ కంచన్‌బాగ్ (హైదరాబాద్), బీడీఎల్ భానూర్ (సంగారెడ్డి), బీడీఎల్ విశాఖపట్నం యూనిట్.

వెబ్‌సైట్ : www.bdl-india.in

